APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 08- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 355 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



ట్రంప్ దెబ్బతో పెరిగిన పసిడి ధర 2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



# ఇక ఇంజినీర్ల వంతు!

- కాళేశ్వరం ఇంజనీరింగ్ అధికారుల అక్రమార్జన, దోపిడిపై ఈడీ నజర్!
- ఇప్పటికే కీలకంగా వ్యవహరించిన ఇంజనీరింగ్ అధికారులపై దాడులు
- సీఐఆర్ నమోదుకు సిద్ధం? ఇక దోపిడి దారులకు నిద్రలేని రాత్రులే!
- వీరి ఆస్తులను లెక్కించి ఖంగుతిన్న అధికారులు?
- ప్రాజెక్టులో లోపాలకు బాధ్యులైన ఆ అధికారులపై వేటు పడేనా?



**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలో అతి పెద్ద కుంభకోణంగా పేరొందిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టులో పనిచేసిన ముగ్గురు ఇంజినీరింగ్ అధికారుల అక్రమార్జన బహిరంగ మార్కెట్‌లో రూ.800 కోట్ల పైగా ఉన్నట్లు తెలంగాణ అవినీతి నిరోధక విభాగం ప్రాథమికంగా అంచనాకు వచ్చింది.

**ఇక దోపిడిదారులకు నిద్రలేని రాత్రులే!**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలో అతి పెద్ద కుంభకోణంగా పేరొందిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టులో పనిచేసిన ముగ్గురు ఇంజినీరింగ్ అధికారుల అక్రమార్జన బహిరంగ మార్కెట్ లో రూ.800 కోట్ల పైగా ఉన్నట్లు తెలంగాణ అవినీతి నిరోధక విభాగం ప్రాథమికం గా అంచనాకు వచ్చింది. ఇప్పటికే ఈ కుంభకోణం పై ఏసీబీ విచారణ జరుగుతుండగా, త్వరలో ఈడీ రంగప్రవేశం చేసే అవకాశాలు న్నాయి ఈ ముగ్గురు అక్రమంగా అర్జించిన సొమ్మును పలు మార్గాలలో మళ్ళించడమే కాకుండా బినామీల పేర్ల మీద పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టారు. ఇందులో నిధుల మళ్లింపు వ్యవహారం ప్రివెన్షన్ ఆఫ్ మనీల్యాండరింగ్ కింద వస్తుందనే విషయాన్ని ఈడీ పరిగణనలోకి తీసుకున్నది. దీంతో ముగ్గురిపై ఈసీఐఆర్ నమోదు కోసం తెలంగాణ ఏసీబీ నుంచి కేసు వివరాలు, డాక్యుమెంట్లు తెప్పించుకోవాలనే నిర్ణయానికి ఈడీ వచ్చింది.

**ఇప్పటికే అధికారులపై దాడులు**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించి చక్రం తిప్పిన ఇంజనీరింగ్ అధికారులపై దాడులు నిర్వహించింది. ఇంజినీర్ ఇన్ ఛీఫ్ (రిటైర్డు) సీ.మురళీధర్ రావు,కాళేశ్వరం కార్పొరేషన్ ఈడీ, ఇంజినీర్ ఇన్ ఛీఫ్ భూక్యా హరిరామ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నూనె శ్రీధర్ నివాసాలు,కార్యాలయాలు, సన్నిహితుల ఇళ్లపై ఏసీబీ దాడులు చేసి విలువైన డాక్యుమెంట్లు, బంగారు ఆభరణాలు లాకర్ల సమాచారం, బ్యాంకు డిపాజిట్లు,

మిగతా 2వ పేజీలో..

# అందరి లెక్కలు సరిచేస్తాం





- రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్
- కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు
- మళ్లీ కెసిఆర్ సిఎం కావాలని ఆకాంక్ష
- పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం
- పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ఉండాలి
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు వేసేటప్పుడు రైతుబంధు

మిగతా 2వ పేజీలో..

# బీసీ రిజర్వేషన్ మా చేతుల్లో లేదు

- సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు?
- ఢిల్లీలో చిట్‌చాట్‌లో విభిన్నమైన మాటలు?
- బీసీల కోసం పూర్తి స్థాయిలో పోరాటం చేశాం
- అందుబాటులో ఉన్న మార్గాలన్నీ ప్రయత్నించాం
- స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రత్యామ్నాయమే గతి
- ఢిల్లీ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ వ్యాఖ్యలు విడ్డూరం
- మా కమిట్మెంటుకు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదు
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ప్రధాని ఒత్తిడే కారణంగా భావిస్తాం!



**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్నది మా కమిట్మెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన గురువారం చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ సాధనకోసం రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రయత్నాలు చేశామన్నారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో కాంగ్రెస్ చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరు. బీసీ రిజర్వేషన్ కోసం జంతర్ మంతర్ దగ్గర చేసిన

మిగతా 2వ పేజీలో..

## పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచండి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సిఎం వినతి
- మంత్రులతో కలసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్
- బిసి బిల్లును బిజెపి, బిఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బిఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు

2 లో..



# సెప్టెంబర్ 9..

## ఉప రాష్ట్రపతి ఎన్నిక

- నామినేషన్లకు 21 చివరితేదీ..
- 25న ఉపసంహరణ
- విడుదలైన నోటిఫికేషన్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

సెప్టెంబర్ 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ పక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. నామినేషన్ల

మిగతా 2వ పేజీలో..

# రాజగోపాల్‌పై పార్టీ సీరియస్



**హైదరాబాద్- నీలగిరివార్త :**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది.మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా అసహనం వెళ్లగక్కుతున్నారు. అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీచేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మును గోడు నుంచి పోటీ చేసినట్లు రాజగోపాల్‌రెడ్డి

మిగతా 2వ పేజీలో..



ప్రధానితో కమల్ భేటీ 2 లో..

# చేనేతలకు అండగా ప్రభుత్వం

- చేనేత ఉపాధి మాత్రమే కాదు.. వారసత్వ కళ
- పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల



**హైదరాబాద్- నీలగిరివార్త :**

చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రాన్నిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి

మిగతా 2వ పేజీలో..

# ఆర్టీసీలో ఉద్యోగాల ఎర



2 లో..

- బ్రోకర్లతో జాగ్రత్త అంటూ ఎండీ సజ్జన్నార్ హెచ్చరిక
- త్వరలో అధికారికంగా నోటిఫికేషన్ జారీ అవుతుందని సూచన
- దళారులతో యువత మోసపోవద్దని హితవు

# 750 కోట్లు

- నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో లూటీ
- మూడు రాష్ట్రాల్లో ఇడి సోదాలు

2 లో..






తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

సిఎం రేవంత్‌తో అమిటీ వర్సిటీ ఛాన్సలర్

2 లో..

# షూటింగ్‌లకు పనికొచ్చేలా..

- తెలంగాణలో పర్యాటకరంగం అభివృద్ధి
- సినిమాలకు అనుగుణంగా ఆకర్శించేలా చర్యలు
- జయేశ్ రంజన్ అధ్యక్షతన ప్రత్యేక భేటీలో నిర్ణయం



**హైదరాబాద్- నీలగిరివార్త :**

సినిమా షూటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై అధికారుల స్థాయిలో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నిర్ణయించారు.ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక, సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో

మిగతా 2వ పేజీలో..

# విద్యుత్ శాఖకు ఏడాదికి 36 కోట్ల నష్టం

- ఈ నష్టానికి కారకులెవరు?
- వ్యవసాయ బోర్ల మాటున విద్యుత్ చౌర్యం
- ప్రభుత్వ ఆదాయానికి గండి!
- మోటార్లకు కాయిల్ పెట్టి మరి చౌర్యం
- చోద్యం చూస్తున్న అధికారులు..
- దర్జాగా రైతన్నల వాడకం



**మాడుగుల - నీలగిరివార్త ఉత్తరాంధ్ర బ్యూరో:**

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. అది చాలా రైతన్నలు విద్యుత్ అక్రమ వాడకం వల్ల విద్యుత్ శాఖకు ఏడాదికి 36 కోట్లు ఒక్క మండలంలోని నష్టం వాటిల్లతోందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. రైతన్నలకు పగటి పూట త్రీ ఫేస్ ద్వారా విద్యుత్ సరఫరా చేస్తుంటే, అది చాలా

మిగతా 2వ పేజీలో..

నీలగిరి వార్త
గురువారం
07- 08- 2025

## ప్రధాని మోడీతో కమలహాసన్ భేటీ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన నటుడు కమలహాసన్ ప్రధాని నరేంద్ర మోదీని గురువారం కలిశారు.సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా.తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరానని తెలిపారు.

## నకిలీ జీఎస్టీ ఇన్వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జీఎస్టీ ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో గురువారం ఈడీ సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మూడు రాష్ట్రాల్లోని సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లోని షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది.

## ఆర్టీసీలో ఉద్యోగాల ఎర

**బ్రోకర్లతో జాగ్రత్త అంటూ సజ్జనార్ హెచ్చరిక**

**హైదరాబాద్- నీలగిరివార్త :** టీజీఎస్ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఉద్యోగాలు పైరవీలతో రావని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుందన్నారు. ఈ నియామక ప్రక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.

## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

**సీఎం రేవంత్‌తో అమిటీ వర్సిటీ ఛాన్సలర్**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ యూనివర్సిటీఛాన్సలర్ అతుల్‌చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డిని అమిటీ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ మా చేతుల్లో లేదు

మొదటిపేజీ తరువాయి..

ధర్నాపై బీజేపీ,బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరంగా ఉన్నాయని అన్నారు. మా కమిట్మెంట్కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని తేల్చి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ ప్రభుత్వం అన్ని విధాలా పోరాడుతుందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ బిల్లుకు ఆమోదం తెలిపేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తామని అన్నారు.

**ప్రధాని ఒత్తిడే కారణంగా భావిస్తాం!**

రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం వేచి చూస్తున్నామని, సాయంత్రం వరకు లభించకపోతే రాష్ట్రపతిపై ప్రధాని ఒత్తిడి తెచ్చారనే భావించాల్సి ఉంటుందని రేవంత్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కోసం పూర్తిస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ విషయంలో మాకు విపక్షాల నుంచి సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదు. జంతర్‌మంతర్ వేదికగా మా గళాన్ని గట్టిగా వినిపించాం.మా వాయిస్ దేశమంతా వినిపించింది. ఈ విషయంలో మా ఆఖరి పోరాటాన్ని పూర్తి చేశాం. ఇక నిర్ణయం తీసుకోవాల్సింది బీజేపీనే. బీసీలకు తమ పార్టీనే న్యాయం చేస్తుందన్న బీజేపీ నాయకులు.. బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎందుకు కేంద్రంతో చర్చలు చేయట్లేదు. ఈ బిల్లు ఆమోదా నికి ఎందుకు కృషి చేయట్లేదు అని ప్రశ్నించారు రేవంత్.

## రాజగోపాల్‌పై పార్టీ సీరియస్

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. తన కు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని, అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పద వి కావాలా? మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని అన్నారు. అంతకుముందు కూడా పలు సందర్భాల్లో సిఎం వ్యాఖ్యలను ఖండించారు. బోగస్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు.

## చేనేతలకు అండగా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజే శారు. జాతీయ చేనేత దినోత్సవం సంద ర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన చేనేత ప్రద్శన కార్యక్రమం లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు.

## షూటింగ్‌లకు పనికొచ్చేలా..

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక సమావేశం జరిగింది. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు ఈ సమావేశం నిర్వహించారు.

## ట్రంప్ దెబ్బతో పెరిగిన పసిడి ధర

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ట్రంప్ సుంకాల దెబ్బకు బంగారం ధర మళ్లీ కొండెక్కి కూర్చుంది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒకేరోజు రూ.3,600 మేర పెరిగి రూ.1.02,620 వద్ద రికార్డు స్థాయికి చేరింది. బుధవారం నాటికి దిల్లీలో 10 గ్రాముల బంగారం రూ.99,020గా ఉందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది.

## సెప్టెంబర్ 9..ఉప రాష్ట్రపతి ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

ఉపసంహ రణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టో రల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు.

# బిసి బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచండి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సిఎం వినతి
- మంత్రులతో కలసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్
- బిల్లును బిజెపి, బిఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బిఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని ఖర్గేకు సీఎం వివరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుం టుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని ఇ÷ూ చట్టం చేసిందని, ఇ÷ూ చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు.

ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, -టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

## అందరి లెక్కలు సరిచేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతు బంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టుకుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని కేటీఆర్ అన్నారు.తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని కేటీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి.రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెళ్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎంక్వయిరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

## విద్యుత్ శాఖకు ఏడాదికి 36 కోట్ల నష్టం

మొదటిపేజీ తరువాయి..

రైతన్నలు మీట ర్లకు కాయిల్ పెట్టి రాత్రులు తెల్లవారే వరకు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. దీనివల్ల మండలంలోని 3500 మోటార్ల ద్వారా రోజుకు సుమారు 10 లక్షలు నష్టం వాటిల్లుతుందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. అనకాపల్లి జిల్లాలోని విమాడుగుల మండలంలో గల వ్యవసాయ మోటార్ల ద్వారా అధిక శాతం విద్యుత్ చౌర్యం జరుగుతుందనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. విద్యుత్ సౌర్యం పట్ల అధికారుల ఉదాసీత తేటతెల్లమవుతుంది అనక తప్పదు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే విద్యుత్ అక్రమ వాడకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని తెలుస్తోంది. ఈ సంఘటనకు సంబంధించి న వివరాలు ఇలా ఉన్నాయి. వి మాడుగుల మండలంలో రైతన్నలు ఉచిత విద్యుత్ మాటున విద్యుత్ అదనంగా వాడుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. ప్రభుత్వం రైతన్నలకు 9 గంటలు త్రీ పేజ్ ద్వారా ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తుంది, అనంతరం నిలిపివేస్తుండడంతో రైతన్నలు మీటర్లకు కాయిల్ అమర్చి టూ పేజ్ కరెంటు సైతం వినియోగించడం వల్ల విద్యుత్ చౌర్యం జరిగిపోతుంది. వి మాడుగుల మండలంలో 3500 వ్యవసాయ మోటార్లు ఉండగా సుమారు 3000 మోటార్లు కలిగిన రైతులు విద్యుత్ చౌర్యం చేస్తూ ప్రభుత్వానికి నష్టాన్ని కలిగిస్తున్నారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి దీనివల్ల రోజుకు పది లక్షలు నష్టం వస్తుందని, నెలకు మూడు కోట్ల వరకు నష్టపోతున్నామని సంబంధిత అధికారులే చెబుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే తెలుస్తోంది. వ్యవసాయ బోర్లు కలిగిన రైతుల మోటర్లు పోలాల మధ్యన ఉండటం వల్ల పర్యవేక్షణ కొరవడుతుంది. ఇదే అదునుగా భావించి రైతులు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారనే అభిప్రాయాలు లేకపోలేదు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే తొమ్మిది గంటలు విద్యుత్ పగటిపూట ఇవ్వడంతో సాయంత్రమైతే చాలు రైతన్నలు మీటర్లకు కాయిల్ అమర్చి రాత్రి నుండి తెల్లవారే వరకు విద్యుత్తును టు ఫేస్ లైన్ ద్వారా వాడుతూ ప్రభుత్వం నష్టాన్ని కలిగించేస్తున్నారు. దీనివల్ల రోజుకు మండలంలో సుమారు పది లక్షల వరకు విద్యుత్ శాఖకు నష్టం కలుగుతుందని అభిప్రాయాలు లేకపోలేదు. అధిక శాతం విద్యుత్ చౌర్యం గాదిరాయి సబ్ స్టేషన్‌లోని పీడర్ల పరిధిలో జరుగుతుందన్నది జగమెరిగిన సత్యం. వాస్తవంగా గృహ అవసరాలకు వినియోగించే టూఫేస్ విద్యుత్ నుండి రైతులకు సరఫరా చేసే త్రి ఫేస్ విద్యుత్తును వేరు చేస్తే ఈ అక్రమ విద్యుత్ వాడకం నివారించవచ్చనే అభిప్రాయాలు లేకపోలేదు. అయితే అధికారులు మాత్రం ఆ దిశలో ప్రయత్నాలు చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది మామూళ్ల మత్తులో మునిగిపోతూ పట్టించుకోకపోవడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందనే విమర్శలు లేకపోలేదు. ఈ విషయమై మాడుగుల విద్యుత్ ఉపకేంద్రం ఏఈ ఎం కె రాంబాబు ని ఫోన్లో సంప్రదించగా రైతుల మోటార్లకు కాయలు పెట్టి విద్యుత్ వినియోగించడం చెత్త రిత్యా నేరమని, మండలంలో కాయిల్ పెట్టి విద్యుత్ వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిన వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇటీవల గాదిరాయి ప్రాంతం నుండి ఇరువురు రైతులు కాయల్ వినియోగించడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ విధంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడం వల్ల తమ శాఖకు రోజుకు 10 లక్షల పైనే నష్టం వాటికలుతుందన్నారు. ఇదే కాకుండా గృహ వినియోగదారులకు సరఫరా చేసే విద్యుత్ సిటీ ఫెయిల్ అవుతుందని దీనివల్ల గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేయడం ఇబ్బందికరంగా మారుతుందన్నారు. రైతన్నల విద్యుత్ చౌర్యం నివారించేందుకు ప్రస్తుతం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని. ఇందులో భాగంగానే ఆర్ డి ఎస్ ఎస్ ద్వారా విద్యుత్ స్తంభాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ స్తంభాలు వేసిన అనంతరం గృహ అవసరాలకు 2 పేస్ కరెంట్ 24 గంటలు సరఫరా జరుగుతుందన్నారు. వ్యవసాయ రైతులకు సరపరా చేసే విద్యుత్ విడదీయడం జరుగుతుందని దీంతో రైతన్నలకు త్రీఫేస్ కరెంటు ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన గడువులో విద్యుత్ సరఫరా చేసి అనంతరం సబ్ స్టేషన్ వద్దే నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల విద్యుత్ చౌర్యం నివారించవచ్చన్నారు. అయితే ఆర్ డి ఎస్ ఎస్ పనులు జరుగుతున్నాయని త్వరలోనే పూర్తవుతాయని అప్పటివరకు ఈ ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఎవరైనా ఈ అక్రమ వాడకంపై తమ దృష్టికి తీసుకోవస్తె అక్రమంగా విద్యుత్ వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా తనకు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. విద్యుత్ చౌర్యాన్ని నివారించేందుకు విద్యుత్ స్క్వాడ్ ఉన్నప్పటికీ అక్రమార్కులు చౌర్యానికి పాల్పడుతున్నారన్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఈ తెలిపారు.

## ఇక ఇంజినీర్ల వంతు!

మొదటిపేజీ తరువాయి..

బినామీల పేర్లతో లావాదేవీలు వంటి ముఖ్యమైన దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురిపై జూన్, జూలై నెలలో ఏసీబీ సోదాలు జరిపిన విషయం తెలిసిందే! బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలో అతి పెద్ద కుంభకోణంగా పేరొందిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టులో పనిచేసిన ముగ్గురు ఇంజినీరింగ్ ఇప్పటికే కీలకంగా వ్యవహరించిన ఇంజనీరింగ్ అధికారులపై దాడులు తెలంగాణ అవినీతి నిరోధక విభాగం ప్రాథమికంగా అంచనాకు వచ్చింది.

**ఆస్తులు లెక్కించి ఖంగుతిన్న అధికారులు?**

వీరి ఆస్తుల విలువను బహిరంగ మార్కెట్ లో లెక్కించిన అధికారులు కంగుతిన్నారు.ముగ్గురు ఇంజనీరింగ్ అధికారులే ఇంత భారీ మొత్తంలో వందల కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులుకూడబెట్టారని అంటే పై స్థాయిలో అవినీతి ఇంకా ఎక్కువగా ఉండవచ్చని నీటి పారుదల శాఖ సిబ్బంది చర్చించుకొంటున్న పరిస్థితి కొనసాగుతోంది.ఇలా అక్రమ మార్గంలో ఆర్జించిన సొమ్మును వివిధ మార్గాల్లో మళ్లించి దూరపు బంధువులు, స్నేహితులు, ఉద్యోగుల పేర్ల మీద పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టినట్లు ఈడీకి సమాచారం అందింది. ఏసీబీ నుంచి అందే అధికారిక వివరాల ఆధారంగా త్వరలోనే ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసే అవకాశముంది. కేసు నమోదు అయిన తరువాత పీఎంఎల్ఏ చట్టం ప్రకారం ఆరు నెలల వ్యవధిలో వారి ఆస్తులను జప్తు చేయనున్నారు. ఈ కేసు ముగ్గురికే పరిమితం అయ్యే పరిమితం అయ్యే పరిస్థితి లేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారుల మెడకు చుట్టుకోవం ఖాయంగా కన్పిస్తున్నది.

**ఆ అధికారులపై వేటు పడేనా?**

పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో దాదాపు రెండు వందల మంది అధికారులపై చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అలాగే కొంత మందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చని తెలిపింది. దీంతో కాళేశ్వరం నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన ఆ అధికారులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనన్న ఆస్తకి నెలకొన్నది. అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ అయిన ఎస్.కే. జోషి ప్రాజెక్టులో జరిగిన తీవ్రమైన లోపాలకు బాధ్యత వహించాలని పేర్కొంది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్‌పై కూడా చర్యలు తీసుకోవచ్చని వెల్లడించింది వీరితో పాటు ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శి, నీటిపారుదల శాఖ కార్యదర్శిలపై కూడా చర్యలు తీసుకోవాలని కమిషన్ తెలిపింది. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ బోర్డు మెంబర్స్ అందరిపై, ఈఎన్‌సీ సీ. మురళీధర్, హైపవర్ కమిటీ మెంబర్స్ ఈఎన్‌సీ ఎన్. వెంకటేశ్వర్లు, సీఈ బీ.హరిబాబు, సీఈ టీ.శ్రీనివాస్, సీఈ ఏ. నరేందర్ రెడ్డి, ఎస్ఈ కే.ఎస్.ఎస్. చంద్రశేఖర్, ఈఈ బసవరాజు, సీఈ జే. శ్రీదేవి, సీఈజీ. రమేశ్, సీఈజే.ఆశీర్వాదం, స్టేట్ లెవెల్ స్టాండింగ్ కమిటీ మెంబర్స్ ఈఎన్‌సీ జీ. అనిల్ కుమార్, ఈఎన్‌సీ బీ. నాగేందర్ రావు, సీఈ టీ. పరిమళ, సీఈ శంకర్ నాయక్ లపై చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసింది. అలాగే తప్పుడు సాక్ష్యాలు చెప్పిన సీఈ టీ. శ్రీనివాస్, ఈఈ సర్దార్ ఓంకార్ సింగ్, సీఈ బీ. హరిరామ్, సీఈ ఏ. నరేందర్ రెడ్డిలపై క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవచ్చిని ఘోష్ కమిషన్ వెల్లడించింది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన అధికారులు అందరిలో టెన్షన్ మొదలైనట్లు తెలుస్తోంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# తారాపురం లో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రారంభోత్సవం

**నీలగిరి వార్త ప్రతినిధి (ఆగష్టు 7)**

తారాపురం లో నూతనంగా నిర్మించిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి పెద్దకదబురు మండల కన్వీనర్ %దీ%. రామ్మోహన్ రెడ్డి ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు ఆలయ అర్చకులు శాలువ మరియు పూల మాలతో సత్కరించడం జరింగింది. ఈ కార్యక్రమంలో భీమ్ సేన్ రావ్ సోకాశిక్ స్వామి, రామిరెడ్డి పాల్గొన్నారు



# వైసిపి నాయకులకు ఘన సన్మానం

**ఎమ్మిగనూరు నీలగిరి వార్త ప్రతినిధి**

వైసిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ లను సన్మానించిన ఎమ్మిగనూరు మండలం కడివేళ్ళ గ్రామం నాయకులు. ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ లను సన్మానించిన ఎమ్మిగనూరు మండలం ఐ.టీ. వింగ్ అధ్యక్షులు కడివేళ్ళ %ా%.వెంకటేష్ .

ఈ సందర్భంగా మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ సహకారంతో ఈ పదవి ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ క్రిష్ణయ్య,ఉరుకుందు గౌడ్,సుదర్శన్ గౌడ్,పేద్దయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# గుడిని గుడి లింగాన్ని మింగి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి జిల్లా పాడేరు మండల కేంద్రానికి అతి సమీపంలో ఉన్న గుత్తుల పుట్టు వారపు సంత ఏజెన్సీ లో అతిపెద్ద సంత ఏడాది పొడవున గిరిజనులు ఏదో రకంగా వాళ్ళు పండింటటువంటి పంటలు దినుసులు కావచ్చు, కొండల్లో సేకరించినవి కావచ్చు ఇక్కడ తీసుకొచ్చిన అమకాలు వారి అవసరాలకు అనుగుణంగా వారానికి సరిపడ్డ సరకులు కొనుకొని సంత మధ్యలో వున దేవాలయానికి వెళ్లి వారి వ్యాపారాలు బాగా జరిగిందనో, లేక వ్యాపారంలో మంచి లాభం వచ్చిందనో, కుటుంబ సభ్యులు బాగున్నారనో మొత్తానికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటూ గుడిని దర్శించుకొంటు ఉంటారు. అయితే ఈవారం (గురువారం) జరిగిన వారపు సంత లో గుడిలో వింత పోకడ చోటుచేసుకుంది అదేమిటంటే గుడిని గుడిలో ఉన్న లింగాన్ని మింగి వ్యాపారం కొనసాగిస్తున్న వింత ఘటన చోటు చేసుకొంది.సంతకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆచార్యానికి గురిచేసింది. ఏకంగా గుడి తలుపులు మూసివేసి గుడినంతట ఆక్రమించి ఓ కూర కాయలు వ్యాపారం నిర్వహించడం పట్ల పలువురు అసహన వ్యక్తం చేశారు. ఇదేమమ్మ ఇక్కడ వేసవంటే వర్షం వస్తుంది అందుకే వేశానని. పూజ ఎలా చేయాలంటే ఈ వారానికి బయట నుంచి మొక్కుకోమని ఉచితం సలహా ఇచ్చింది . ఆమె ఇచ్చిన సలహాకు అమాయకత్వానికి నవ్వాలో లేక ఏడ్వాలో అర్థం కాక కంగు తిన్నారు . గత్యంతరం లేక బయట నుంచి మొక్కుకోనీవెళ్ళే పరిస్థితి నెలకొంది.



# విద్యుత్ శాఖకు ఏడాదికి 36 కోట్ల నష్టం

**మాడుగుల నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో**



ఈ నష్టానికి కారకులెవరు!!!?

వ్యవసాయ బోర్లా మాటున విద్యుత్ చౌర్యం.!!?

ప్రభుత్వ ఆదాయానికి గండి! !

మోటార్లకు కాయిల్ పెట్టి మరి చౌర్యం

చోద్యం చూస్తున్న అధికారులు దర్జాగా

రైతన్నల వాడకాలు !!!?

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. అది చాలా రైతన్నలు విద్యుత్ అక్రమ వాడకం వల్ల విద్యుత్ శాఖకు ఏడాదికి 36 కోట్లు ఒక్క మండలంలోని నష్టం వాటిల్లతోందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. రైతన్నలకు పగటి పూట త్రీ ఫేస్ ద్వారా విద్యుత్ సరఫరా చేస్తుంటే, అది చాలా రైతన్నలు మీటర్లకు కాయిల్ పెట్టి రాత్రులు తెల్లవారే వరకు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. దీనివల్ల మండలంలోని 3500 మోటార్ల ద్వారా రోజుకు సుమారు 10 లక్షలు నష్టం వాటిల్లుతుందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. అనకాపల్లి జిల్లాలోని విమాడుగుల మండలంలో గల వ్యవసాయ మోటార్ల ద్వారా అధిక శాతం విద్యుత్ చౌర్యం జరుగుతుందనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. విద్యుత్ సౌర్యం పట్ల అధికారుల ఉదాసీత తేటతెల్లమవుతుంది అనక తప్పదు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే విద్యుత్ అక్రమ వాడకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని తెలుస్తోంది. ఈ సంఘటనకు సంబంధించి న వివరాలు ఇలా ఉన్నాయి. వి మాడుగుల మండలంలో రైతన్నలు ఉచిత విద్యుత్ మాటున విద్యుత్ అదనంగా వాడుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. ప్రభుత్వం రైతన్నలకు 9 గంటలు త్రీ పేజ్ ద్వారా ఉచిత విద్యుత్ను సరఫరా చేస్తుంది, అనంతరం నిలిపి వేస్తుండడంతో రైతన్నలు మీటర్లకు కాయిల్ అమర్చి టూ పేజ్ కరెంటు సైతం వినియోగించడం వల్ల విద్యుత్ చౌర్యం జరిగిపోతుంది. వి మాడుగుల మండలంలో 3500 వ్యవసాయ మోటార్లు ఉండగా సుమారు 3000 మోటార్లు కలిగిన రైతులు విద్యుత్ చౌర్యం చేస్తూ ప్రభుత్వానికి నష్టాన్ని కలిగిస్తున్నారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి దీనివల్ల రోజుకు పది లక్షలు నష్టం వస్తుందని, నెలకు మూడు కోట్ల వరకు నష్టపోతున్నామని సంబంధిత అధికారులే చెబుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే తెలుస్తోంది. వ్యవసాయ బోర్లు కలిగిన రైతుల మోటర్లు పోలాల మధ్యన ఉండటం వల్ల పర్యవేక్షణ కొరవడుతుంది. ఇదే అదునుగా భావించి రైతులు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారనే అభిప్రాయాలు లేకపోలేదు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే తొమ్మిది గంటలు విద్యుత్ పగటిపూట ఇవ్వడంతో సాయంత్రమైతే చాలు రైతన్నలు మీటర్లకు కాయిల్ అమర్చి రాత్రి నుండి తెల్లవారే వరకు విద్యుత్తును టు ఫేస్ లైన్ ద్వారా వాడుతూ ప్రభుత్వం నష్టాన్ని కలిగించేస్తున్నారు. దీనివల్ల రోజుకు మండలంలో సుమారు పది లక్షల వరకు విద్యుత్ శాఖకు నష్టం కలుగుతుందని అభిప్రాయాలు లేకపోలేదు. అధిక శాతం విద్యుత్ చౌర్యం గాదిరాయి సబ్ స్టేషన్ లోని పీడర్ల పరిధిలో జరుగుతుందన్నది జగమెరిగిన సత్యం. వాస్తవంగా గృహ అవసరాలకు వినియోగించే టూఫేస్ విద్యుత్ నుండి రైతులకు సరఫరా చేసే త్రి ఫేస్ విద్యుత్తును వేరు చేస్తే ఈ అక్రమ విద్యుత్ వాడకం నివారించవచ్చనే అభిప్రాయాలు లేకపోలేదు. అయితే అధికారులు మాత్రం ఆ దిశలో ప్రయత్నాలు చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది మామూళ్ల మత్తులో మునిగిపోతూ పట్టించుకోకపోవడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందనే విమర్శలు లేకపోలేదు. ఈ విషయమై మాడుగుల విద్యుత్ ఉపకేంద్రం ఏఈ ఎం కె రాంబాబు ని ఫోన్లో సంప్రదించగా రైతుల మోటార్లకు కాయలు పెట్టి విద్యుత్ వినియోగించడం చెత్త రిత్యా నేరమని, మండలంలో కాయిల్ పెట్టి విద్యుత్ వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిన వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇటీవల గాదిరాయి ప్రాంతం నుండి ఇరువురు రైతులు కాయల్ వినియోగించడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ విధంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడం వల్ల తమ శాఖకు రోజుకు 10 లక్షల పైనే నష్టం వాటికలుతుందన్నారు. ఇదే కాకుండా గృహ వినియోగదారులకు సరఫరా చేసే విద్యుత్ సిటీ ఫెయిల్ అవుతుందని దీనివల్ల గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేయడం ఇబ్బందికరంగా మారుతుందన్నారు. రైతన్నల విద్యుత్ చౌర్యం నివారించేందుకు ప్రస్తుతం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని. ఇందులో భాగంగానే ఆర్ డి ఎస్ ఎస్ ద్వారా విద్యుత్ స్తంభాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ స్తంభాలు వేసిన అనంతరం గృహ అవసరాలకు 2 పేస్ కరెంట్ 24 గంటలు సరఫరా జరుగుతుందన్నారు. వ్యవసాయ రైతులకు సరపరా చేసే విద్యుత్ విడదీయడం జరుగుతుందని దీంతో రైతన్నలకు త్రీఫేస్ కరెంటు ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన గడువులో విద్యుత్ సరఫరా చేసి అనంతరం సబ్ స్టేషన్ వద్దే నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల విద్యుత్ చౌర్యం నివారించవచ్చున్నారు. అయితే ఆర్ డి ఎస్ ఎస్ పనులు జరుగుతున్నాయని త్వరలోనే పూర్తవుతాయని అప్పటివరకు ఈ ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఎవరైనా ఈ అక్రమ వాడకంపై తమ దృష్టికి తీసుకోవస్తె అక్రమంగా విద్యుత్ వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా తనకు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. విద్యుత్ చౌర్యాన్ని నివారించేందుకు విద్యుత్ స్క్వాడ్ ఉన్నప్పటికీ అక్రమార్కులు చౌర్యానికి పాల్పడుతున్నారన్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఈ తెలిపారు.

# స్పష్టమైన వైఖరి తెలిపాకే చంద్రబాబు పర్యటించాలి

## తెలపకపోతే ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకుంటాం.

## పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో నారా చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటిస్తుంటే అన్ని వర్గాల గిరిజనులు ఏమి ప్రళయం పుట్టుకొస్తుందని భయాందోళనలకు లోన్ అవుతున్నారని పాడేరు ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. ఈ నెల 9 న పాడేరు జిల్లా కేంద్రంలో జరిగే ఆదివాసీ దినోత్సవం రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాడేరు పర్యటించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2024లో ఎన్నికల ప్రచారానికి వచ్చి అరకు వేదికగా వేలాది మంది గిరిజనుల సాక్షిగా బహిరంగంగా సభలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేస్తామని లేదా ప్రత్యామ్నాయ జీవో తీసుకొస్తామని , స్పెషల్ డిఎస్సీ భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఏ ఒక్క హామీను కూడా అమలు చేయకుండా గిరిజన సమాజాన్ని గిరిజన నిరుద్యోగ యువతను నిలువున మోసం చేశారన్నారు. ఈనెల 9 వ తేదీన గిరిజన ప్రాంతంలో పర్యటించేముందు జీవో నెంబర్ .3పై, అలాగే 1/70 చట్టం మీద స్పష్టమైన ప్రకటన చేసిన తరువాత ఈ ఆదివాసీ ప్రాంతంలో అడుగుపెట్టాలని లేని పక్షంలో ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇంటింటికి రేషన్ డెలివరీ చేసి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేసిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఇంటింటికి రేషన్ వ్యవస్థను రద్దు చేసి కష్టాలను తెచ్చిపెట్టిందన్నారు. గిరిజన ప్రాంతంలో మైళ్ళ కొద్దీ కాలినడకన వెళ్లి కొండలు గుట్టలు ఎక్కుతూ అష్ట కష్టాల మీద సరుకులుతెచ్చుకుంటున్నారన్నారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటింటికి రేషన్ సరుకులు అందటం లేదన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో గిరిజన ప్రాంతంలో డోలి మోతలు మరింత ఎక్కువైందని స్పష్టం చేశారు. అడవి తల్లి బాట పేరుతో హంగు ఆర్భాటాలు చేసినా కూటమి ప్రభుత్వం నేటికీ ఏడాదిన్నర కాలంలో ఒక్క రోడ్డు కూడా నిర్మించలేదని దుయ్యబట్టారు.కూటమి ప్రభుత్వం హయంలో ఐటిడిఏ ఉద్యోగులు వ్యాపారాలు చేయడంమానుకోవాలని ,కూటమి ప్రభుత్వం అండదండలతో



ఐటీడీఏలో ఉన్నత స్థాయిలో ఉన్న ఉద్యోగులు స్థానిక గిరిజనులను ప్రలోభలకు గురిచేసి కాఫీ మిరియాల వ్యాపారం చేయడం ఏమిటని ప్రశ్నించారు.వ్యాపారాలు చేయాలనుకుంటే ఉద్యోగులు మానుకొని వ్యాపారాలు చేయాలని సూచించారు. గిరిజన సమాజానికి సేవ చేయాల్సిన అధికారులు వ్యాపారంలో అడుగుపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. వ్యాపారంలో కూడా గిరిజన రైతులకు చెల్లించాల్సిన సొమ్ము చెల్లించకుండా వారి అమాయకత్వని ఆసరాగా చేసుకుని మోసం చేస్తున్నారని స్పష్టం చేసారు. ఇందుకు ఇటీవల పాడేరులో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడిగా పనిచేసిన రజిని ఓ ఉదాహరణ అని స్పష్టం చేశారు. ఇకనైనా ఉన్నత ఉద్యోగులు తమ సొంత వ్యాపారాలు మానుకొని గిరిజన జాతి అభ్యున్నతి కోసం తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, మండల ఉపాధ్యక్షులు వణుగు బసవన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి వంతల రాంబాబు, లకే రామ సత్యవతి, వంతల నరేష్, వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు సర్వ సూర్యనారాయణ, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కిలో ఊర్వశిరాణి, గుత్తులపూట్టు ఎంపీటీసీ సభ్యుడు దూసూరి సన్యాసిరావు, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుల్లెల లింగమూర్తి, పార్టీ సీనియర్ నాయకులు తమబా వెంకటేశ్వరరావు, కూడా సుబ్రహ్మణ్యం, తమర్బా బాబుల్ నాయుడు, రాజేష్ పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందించవలసిన బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని గురువారం పట్టుకున్న సివిల్ సప్లై అధికారులుకొవ్వూరు హైవే గ్రామన్ బ్రిడ్జి వద్ద విజిలెన్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిఎస్పి తాతారావు సూచనలతో సీఐ గోపాలకృష్ణ విజిలెన్స్ తనిఖీలు నిర్వహించాగ. దెందులూరు నుంచి రాజానగరం వెళుతున్న ఐసర వ్యాన్ వాహనంలో 9540 కేజీల 4,38,840/- లక్షల రూ..విలువచేసేపిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకునరు స్థానిక సివిల్ సప్లై డిటి ఎం సునీత పరివేక్షణలో పిడిఎఫ్ బియ్యన్ని పట్టుకున్నారు . అనంతరం పిడిఎస్ బియ్యాన్ని ప్రభుత్వ గోదాముకు తరలించి. ఐషరా వ్యాను వాహనం%ూరా 39ఖఖీ% 4604 కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. డ్రైవర్ పై కేసు నమోదు చేశారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# స్వామినాథన్ సూచనలకు విలువేదీ?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్ధతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్దికి సూచించిన సలహాలను విస్మిరస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడుతున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

# ఓం వరలక్ష్మి నమోస్తుతే

శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం.వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఈ రోజున భారతదేశంలో ఐచ్ఛిక సెలవు దినాన్ని ప్రకటిస్తారు.

**వరలక్ష్మీవ్రతం సందర్భంగా అలంకరించిన విగ్రహం తో పూజ జరుపుకొనేవారు**

**నమస్తేస్తు మహామాయే**
**శ్రీ పీఠే సుర పూజితే**
**శంఖచక్ర గదా హస్తే మహాలక్ష్మీ**
**నమోస్తుతే తాత్పర్యం**

మహామాయారూపిణి, శ్రీపీఠవాసిని, దేవతలు నిరంతరం సేవించే లోకమాత, శంఖ, చక్ర, గదల్ని ధరించిన మహాలక్ష్మీ దేవి అష్టైశ్వర ప్రదాయిని. అష్ట సంపదల్ని అందించే జగన్మంగళదాయిని. అష్టై శ్వరాల్నీ కలగజేసే అష్టలక్ష్మి రూపాన్నే వరలక్ష్మీ దేవిగా మనం ఆరాధిస్తాం. భక్తితో పూజించిన వారికీ, కొలిచినవారికీ కొంగు బంగారమై వరాలనిచ్చే మహాలక్ష్మే వరలక్ష్మి.స్కాంద పురాణంలో పర మేశ్వరుడు వరలక్ష్మీ వ్రతం గురించి పార్వతీదేవికి వివరించిన వైనం ఉంది. లోకంలో స్త్రీలు సకల ఐశ్వర్యాలనూ, పుత్రపౌత్రాదులనూ పొందేందుకు వీలుగా ఏదైనా ఓ వ్రతాన్ని సూచించమని పార్వతీదేవి ఆది దేవుణ్ని కోరుతుంది. అప్పుడు శంకరుడు, గిరిజకు వరలక్ష్మీ వ్రత మహాత్మ్యాన్ని వివరించాడని చెబుతారు. అదే సందర్భంలో శివుడు ఆమెకు చారుమతీదేవి వృత్తాంతాన్ని తెలియ జేశాడంటారు. భర్త పట్ల ఆదరాన్నీ, అత్తమామల పట్ల గౌరవాన్నీ ప్రకటిస్తూ చారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతల్ని నిర్వహిస్తూ ఉండేది. మహాలక్ష్మీదేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన చారుమతి, అమ్మవార్ని త్రికరణ శుద్ధిగా పూజిస్తుండేది. ఆ మహా పతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగి, స్వప్నంలో ఆమెకు సాక్షాత్కరిస్తుంది. శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారాన తనను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని ఆమెకు దేవదేవి అభయమిస్తుంది. అమ్మ



ఆదేశానుసారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సిరి సంపదల్ని అందుకుందని ఈశ్వరుడు, గౌరికి విశదపరచాడని పురాణ కథనం. దాంతో పార్వతీ దేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించి, వరలక్ష్మి కృపకు పాత్రురాలైందని చెబుతారు. అష్టలక్ష్ముల్లో వరలక్ష్మీదేవికి ఓ ప్రత్యేకత ఉందంటారు. మిగిలిన లక్ష్మీ పూజలకంటే వరలక్ష్మీ పూజ శ్రేష్ఠమని శాస్త్ర వచనం. శ్రీహరికి ఇష్టమైన, పైగా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు. సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకలాభీష్టాలకోసం, నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని కోరుకుంటారు ప్రతీ ఇంటిలో వరలక్ష్మి వ్రతం జరుపుకుంటారు ముత్తయిదువులని పిలిచీ వాయినాలు ఇస్తారు అన్ని దేవాలయాలలో పూజలు వ్రతాలు జరుగుతాయి

# కోతికి కొబ్బరి చిప్ప దొరికింది!

ఆంధ్ర రాజకీయ చరిత్ర చూస్తే అక్కడి నాయకులకు తమ ప్రాంతం పట్ల, ప్రజల పట్ల అభిమానం, ఆదరం ఏమీ లేవని అర్థమవుతుంది. మద్రాసు కోసం దురాశతో రాష్ట్ర ఏర్పాటు 26 ఏండ్లు ఆలస్యం చేశారు. పోనీ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ ప్రజల గురించి పట్టించుకున్నారా అంటే అదీ లేదు.

నిజానికి ఆ రోజుల్లో (1953) రూ.22 కోట్ల ఆదాయం తక్కువేమీ కాదు. అందులోంచి కొంత ఖర్చు పెట్టి అనువైన చోట ఆంధ్రలో ఒక్క కోటి రూపాయలు వెచ్చించి శాసనసభ, మండలి, హైకోర్టు భవనాలు నిర్మించుకొని రాష్ట్రం ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచించవచ్చు. ఆంధ్రకు ఉన్న 1,053 కిలోమీటర్ల పొడవైన సముద్రతీరంతో వాటిని, రేవులను అభివృద్ధి పరిచి రవాణా సౌకర్యాలు, వ్యాపారాలు వృద్ధి చేసుకోవచ్చు. గోదావరి, కృష్ణా, పెన్నా నదుల వల్ల 3 డెల్టా ప్రాంతాలున్న ప్రాంతం కనుక ఆంధ్ర వ్యవసాయాన్ని వృద్ధి చేయవచ్చు. కొద్దిగా ప్రయత్నించి శ్రద్ధపెడితే తర్వాతి కాలంలో బయటపడ్డ సహజవాయువు నిక్షేపాలు గోదావరి బేసిన్‌లో కాకినాడ దగ్గర ఉన్నవి కనుక్కోగలిగేవారు. ఖనిజ సంపద కూడా అపారంగా ఉన్న ఉత్తరాంధ్రలో ప్రజలకు ప్రత్యామ్నాయ వసతులు చూపించి ఖనిజాలు వెలికితీసి ఉండవచ్చు. ఉత్తరాంధ్రకు కృష్ణా, గోదావరి జలాల గొడవ లేదు. అక్కడ ఐదు ఉపనదులు, అపార ఖనిజ సంపదలు ఉన్నాయి. ఈ రకంగా ప్రకృతి వనరులు ఉపయోగించుకొని ఒక చక్కని, సంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దే బదులు, పక్కవారి రాజధాని దొరికితే చాలనుకున్న ఆ దురాశాపరులు తెలంగాణతో కలిశారు.

తెలంగాణ ప్రాంతం, తెలంగాణ ప్రజలను పీడించటమే కాకుండా తమ సొంత ప్రాంత అభివృద్ధి గురించి అసలు ఆంధ్ర రాజకీయ నాయకులు ఆలోచించలేదు. 1956 నుంచి 2014 దాక ఆంధ్ర నాయకులు కోటీశ్వరులయ్యారే కానీ, తమ ప్రాంతంలో నగరాలు ఎందుకు నిర్మించలేదు? కనీసం ఒక్క నగరమైనా మచ్చుకు అభివృద్ధి ఎందుకు చేయలేదని అడిగితే వారి సమాధానం ఏమిటి? అత్యంత ప్రాచీన దేవాలయాలు, అరకు వ్యాలీ వంటి అందమైన ప్రదేశాలు ఉన్న ప్రాంతంలో పర్యాటక శాఖను ఏర్పరిచి ఆ స్థలాలను అభివృద్ధి చేస్తే ఎంత బాగుండేది! వారి స్వార్థం, పదవీకాంక్ష, అవినీతి బుద్ధితో ఇటు తెలంగాణ ప్రాంతాన్ని దోచుకున్నారు, అటు ఆంధ్ర ప్రాంత ప్రజలపై ఏ మాత్రం కనికరం చూపించలేదు, అభివృద్ధి చేయలేదు. ఒక్క నగరమూ నిర్మించుకోలేదు.

రాజకీయ నాయకులే కాదు, ఇతర ధనవంతులు, వ్యాపారస్థులు, కళాకారులు, శాస్త్రజ్ఞులు %-% ఎవరూ ఆంధ్రలోని సామాన్య ప్రజల గురించి పట్టించుకోలేదు. రాష్ట్రం ఏర్పడ్డాక కూడా మద్రాసును విడిచి రాలేదు. మద్రాసులోనే ఉన్నా, వారే అప్పుడు వచ్చి పరిశ్రమలు, పాఠశాలలు, వైద్యశాలలు ఆంధ్ర ప్రాంతంలో, కనీసం వారి సొంత జిల్లాల్లో పెట్టి ఉంటే ఆంధ్ర దుస్థితి ఇట్లా ఉండేది కాదు కదా! మళ్లీ 2014లో రాష్ట్రం విడిపోయాక కూడా ఇక్కడ వ్యాపారాలు పెట్టి కోట్లు సంపాదించిన వ్యాపారస్థులు, వేల కోట్లు సంపాదించిన ఆంధ్ర సినిమా నటులు కాని, ఇతర ధనవంతులు కాని హైదరాబాద్‌ను ఆక్రమించుకొని ఇక్కడే తిష్ఠ వేశారు. కానీ, ఆంధ్రాలో ఒక్క పరిశ్రమ, సినిమా రంగ వ్యవస్థ, ఏదీ ఏర్పాటు చేయలేదు. ఉద్యోగస్థులు కూడా రోజూ రైలులో వెళ్లి, వచ్చి ఉద్యోగాలు చేశారు గానీ, అక్కడికి తమ నివాసాలను మార్చలేదు. ఇంకా తమాషా ఏమిటంటే వీళ్లెవరూ తెలంగాణ మీద ప్రేమ కలిగినవారు కాదు. ఈ ప్రాంతానికి చెందనప్పుడు, ఈ రాష్ట్రం అంటే ఇష్టం లేనప్పుడు ఆంధ్రలోనే ఉండవచ్చు కదా! తెలంగాణ రాష్ట్ర గీతం పాడటానికి అంగీకరించని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వీళ్లలాగా హైదరాబాద్ వలస రాలేదే! తనను పెంచి పోషించిన మద్రాసులోనే ఉండిపోయారు. ఈ ఆంధ్ర సినిమారంగం అమరావతికి తరలిపోతే అక్కడ అభివృద్ధి కాదా? ఇదీ ఆంధ్రులకు వారి ప్రాంతం మీద ఉన్న ప్రేమ. స్వార్థపరత్వం, అవకాశవాదం, ఏ పద్ధతిలోనైనా డబ్బు సంపాదించటమే వారి ధ్యేయం, వ్యక్తిత్వం. మాతృభూమి మీద లాలసే కానీ, ప్రేమ లేదు!

దీనికి తోడు వార్తా పత్రికలు, ఇప్పటిలాగే మరి ఉమ్మడి మద్రాసు ప్రెసిడెన్సీలో రాజకీయ నాయకులకు వంతపాడటం! ఆంధ్ర పత్రిక ఆంధ్రలో రాజధాని గురించి ఏం రాసిందో చూడండి, రెచ్చగొడుతూ% %'విశాఖలో ఒక్క రోడ్డు మీద కూడా రెండు లారీలు ఒకేసారి ప్రయాణించలేవు. కాకినాడలో రాజధానికి కావలసిన భవనాలు ఏవీ?'

ఎక్కడైనా 150 ఏండ్లు తమ ప్రాంతాన్ని పట్టించుకోకుండా ఉమ్మడి రాజధాని అయిన మద్రాసులోనే రాజకీయ నాయకులు కాలం గడిపినప్పుడు భవనాలు ఎక్కడి నుంచి వస్తాయి? తర్వాత నిర్మించుకోవాలి గాని! ఇంకా చూడండి.. 'రాజమండ్రిలో కనీస వసతులు లేవు'- వసతులు ఎక్కడా పుట్టుకురావు, కల్పించుకోవాలి. 'బెజవాడ అయితే స్థలాల కంటే మనుషులు ఎక్కువ ఉన్నారు'. మరి వినుకొండ ప్రాంతంలో 2014లో కూడా కనీసం 20,000 ఎకరాలు ఉన్నట్టు విన్నాం. మరి 67 ఏండ్ల కిందట జనాభా తక్కువగా ఉండి, అటువంటి స్థలాలు బాగానే ఉండి ఉంటాయి కదా! అసలు ఆంధ్ర నాయకులకు తమ ప్రాంతం గురించిన కనీస అవగాహన అయినా ఉందా?

'గుంటూరు అయితే అక్కడి జనాభాకు సరిపోయినంతే ఉంది'. ఇలా తమ ప్రాంతానికి మద్రాసు నుంచి ఆంధ్ర పత్రిక నడిపే సంస్థ రాస్తుంటే, ఆంధ్రా నాయకులు కనీసం ప్రయత్నాలైనా చెయ్యవద్దా, తమ సొంత రాజధాని కోసం? ఇంక ఈ పత్రిక లాగానే వారు కూడా తమ అసమర్థతను బయట పెట్టుకున్నారు. సూర్య నారాయణరావు అనే నాయకుడి మాటలు.. 'ఇప్పటికే మనం కోటి రూపాయలు కర్నూలు మీద ఖర్చు చేశాం. ఇంకా చేస్తున్నాం కానీ, రాజధానిగా కర్నూలు పనికివస్తుందా? (29.9.1554, ఆంధ్ర పత్రిక)

'మన ఆంధ్ర ప్రభుత్వ ఉద్యోగులు మద్రాసులోనే ఉన్నారు, అద్దె ఇంట్లో ఉన్నట్టు. వారికి ఇక్కడ ఇండ్లు అమర్చాలి. సెక్రటేరియట్ భవనాలు పూర్తవుతాయన్న నమ్మకం లేదు. పైగా ఆ ప్రభుత్వ ఉద్యోగులు ఇక్కడికి వచ్చినా, వారి పిల్లలకు విద్యా వసతులు ఉండవని భయపడుతున్నారు'. (ఆంధ్ర పత్రిక, 1.9.1954)

బతికినా తమ ప్రాంతంలో కనీస అవసరాలు సమకూర్చుకోకుండా, కనీస పాఠశాలలు కూడా లేకపోతే అన్నేండ్లు ఈ నాయకులు ఏమి చేసినట్టు? మద్రాసులో, ఇతర ప్రాంతాల్లో చక్కటి ఇంగ్లిష మీడియం విద్యాసంస్థలు ఉండేవి. మరి తాము తమ ప్రాంత పిల్లల గురించి ఆలోచించవద్దా, ఏమొచ్చినా పట్నం (మద్రాసు) పరిగెత్తడమేనా? అప్పుడు అక్కడ చదువుకున్న చాలామంది ఐసీఎస్ (ఇప్పటి ఐఏఎస్‌తో సమానం) ఆఫీసర్లయ్యారు. మరి ఆంధ్ర ప్రాంత పిల్లలను గాలికొదిలిన ఈ నాయకులను ఏమనాలి? ఇంకా రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి అయిన నీలం సంజీవరెడ్డి మాటలు చూడండి. 'రాష్ట్ర ప్రజలంతా ఉత్సాహంగా హైదరాబాద్ తరలివెళ్లాలని ఎదురుచూస్తున్నారు. కర్నూల్ నుంచి రాజధాని తరలించటానికి ఎవ్వరూ ఇసుమంత కూడా బాధపడటం లేదు'. ఈయనకు ఆంధ్రపత్రిక సంపాదకీయంలో దీటైన చక్కటి ప్రత్యుత్తరమిచ్చారు, ఇలా.. 'ఈ మహానుభావుడే కర్నూలుని రాజధాని చేయకపోతే నేను మద్రాసు నుంచే పాలన చేస్తానని నెహ్రూని బెదిరించాడు. ఇప్పుడు ఇలా అంటున్నాడు'. (9.8.1954, ఆంధ్ర పత్రిక)

అయినా హైదరాబాద్ రాజధాని అయితే ఆంధ్రలోని సామాన్య ప్రజలకు ఏం లాభం? తుగ్లక్ లాగ ప్రజలందరినీ తెలంగాణకు తరలించే ప్లానా? పైగా సామాన్య జనాలకు రాజధాని అందుబాటులో ఉండాలి కానీ, 200 కిలోమీటర్ల దూరంలో ఉంటే ఏం లాభం? 'ఎప్పటికెయ్యది ప్రస్తుతమా మాటలాడే' ఆంధ్ర నాయకులకు అడ్డేముంది? 400 ఏండ్ల నుంచీ అత్యంత సుందరమైన నగరంగా ఉన్న తెలంగాణ రాజధానిని తానే కట్టానంటాడు 75 ఏండ్ల నారా పెద్దబాబు. ఇట్లా మల్లగుల్లాలు పడుతున్న ఆంధ్ర నాయకుల అదృష్టం బాగుండి, తెలంగాణకు దుర్దశ మొదలై నాటి ప్రధాని నెహ్రూ పార్లమెంటులో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ (ఎస్ఆర్సీ) కమిషన్ త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రకటించారు. ఇంకేముంది, కోతికి కొబ్బరి చిప్ప దొరికింది!

## ప్రధాని మోడీతో కమలహాసన్ భేటీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్7నీలగిరి వార్త**

ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన నటుడు కమలహాసన్ ప్రధాని నరేంద్ర మోదీని గురువారం కలిశారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. కీళడి గురించి చర్చించా. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరానని తెలిపారు. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్.. రాజ్యసభ ఎంపీగా జులైలో ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'థగ్‌లైఫ్'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు.



# రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలి- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గురువారం వికారాబాద్ సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అసిస్టెంట్ కల్లెక్టర్ హర్ష్ చౌదరిల తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన ఎలా చెప్తున్నారని అని టీచర్ ని అడిగి తెలుసుకున్నారు.క్లాస్ రూమ్ లో విద్యార్థులతో ముచ్చటించారు.ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట గది, టైలెట్స్, బియ్యం నాణ్యత మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టి కాహారాన్ని అందించాలన్నారు. పరిశు భ్రమైన మంచినీటిని వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్ ఆనంద్ ఏకగ్రీవంగా ఎన్నిక

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 7 :**



సంగారెడ్డి జిల్లా నాల్గవ మహాసభ ఈ నెల 2,3వ తేదీల్లో నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించడం జరిగింది మహాసభలో రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ ఆనంద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ పదవి బాధ్యతను పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల వర్గాల కోసం కార్మికుల కోసం విద్యార్థి యువకుల కోసం పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీని మరింత బలపరిచే విధంగా నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్య లపై సబ్ కలెక్టర్ ఉమా హారతి ను కలిసిన అలిగే జీవన్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 7:**

నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రం లో పలు సమస్యలపై ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ని కలిసిన న్యాయవాది, ఎమ్మార్పిఎస్ కన్వీనర్ అలిగే జీవన్. ఈ సందర్భంగా అలిగే జీవన్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం లో రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్డు పూర్తిగా చెడిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సబ్ కలెక్టర్ ఉమహారతి కి విన్నవించారు. వెంటనే మారమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని, లేని పక్షం లో ఉద్యమం ఉదృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం తడ్కల్ మండల అధ్యక్షులు లాల్ కుమార్, ఉపధ్యక్షులు అంజి, గంగారాం, రాజు, సాయిలు, డేవిడ్, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ ల సాధనకై తరలివెళ్లిన పెన్షన్ దారులు

- పెంచిన పెన్షన్లు అమలు చేసేదాకా ఉద్యమిస్తూనే ఉంటాం
- ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ ఆడ్డూరి అనిల్ మాదిగ
- మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 07**

కాంగ్రెస్ హామీగా ఇచ్చిన పెన్షన్లు అమలు చేసేదాకా ఉద్యమిస్తూనే ఉంటామని అన్నారు ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డురి అనిల్ మాదిగ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ గురువారం రోజున మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో హసన్ పర్తి మండలంలోని ఎంటీఆర్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే పెన్షన్ దారుల సన్మాహక సమావేశానికి బయలుదేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో వికలాంగులకు 6 వేల రూపాయలు వృద్ధులు వితంతువులు డయాలసిస్ హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు 4 వేల రూపాయల పెన్షన్ అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అమలు చేస్తామన హామీ అమలు కాలేదని అన్నారు ప్రజా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఆరోగ్యశ్రీ పథకం సాధించుకున్న తరహాలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టుతామని పేర్కొన్నారు ఆగస్టు 13 తేదీన చలో హైదరాబాద్ లక్షలాది మంది వికలాంగులు వృద్ధులు వితంతులతో కూడిన భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు సభ నిర్వహణ జరగకముందే పెంచిన పెన్షన్లు అమలు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు పెన్షన్ల హక్కుల సాధనకై ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పీ యస్ జిల్లా నాయకులు మారుపాక రవి నార్లగిరి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ జిలుగుల అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాస్ ఐలయ్య పవన్ ప్రశాంత్ ఐలమ్మ రమేష్ రాధమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# కామారెడ్డి డిక్లరేషన్ తో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్

42 శాంతం రిజర్వేషన్ నిజంగా బి సి ల కోసమా..!

లేక మతపరమైన ఓట్ల కోసమా..!

కులగణన సర్వే అంతా బోగస్..!ఇప్పటి వరకు ఈ కులం ఎంత మందో చెప్పలేని కాంగ్రెస్ ప్రభుత్వం..!

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేపై బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ తీవ్ర విమర్శలు చేశారు.“కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు నిజంగా బీసీల కోసమా, లేక మతపరమైన ఓట్ల కోసమా?” అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ తీసుకువచ్చిన రిజర్వేషన్‌లో ముస్లిం వర్గానికి 10 శాతం కేటాయించడాన్ని ఉద్దేశిస్తూ, “ఆ 10 శాతం మైనారిటీలకు పోతే, బీసీలకు మిగిలేది ఎంత?” అని నిలదీశారు. గతంలో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం 23 శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్ అంటూ మరోసారి బీసీలను మోసం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నిజమైన సామాజిక న్యాయం జరగాలంటే నిజమైన కులగణన అవసరమని చెప్పారు. అయితే, కాంగ్రెస్ నిర్వహించిన కులగణన సర్వే పూర్తిస్థాయిలో నిర్వహించలేదని, హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కూడా సర్వే జరగలేదని విమర్శించారు. అంతేకాదు, “ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఒక బీసీ వ్యక్తిని కూడా ప్రధానమంత్రి గానీ, ముఖ్యమంత్రి గానీ చేయలేదు” అని తీవ్రస్థాయిలో ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రధానమంత్రి బీసీ చేశాం.తెలంగాణలో అధికారంలోకి వస్తె ముఖ్యమంత్రినీ బీసీ నీ చేస్తాం కేంద్రం మంత్రివర్గంలో 27 మంది బీసీలను మంత్రులను చేశాం. మీ కాంగ్రెస్ పార్టీకి బీసీల మీద చిత్తశుద్ధి లేక మీ మంత్రివర్గంలో బీసీలను నియమించుకోలేదు యూపీఏ పదేళ్ల పాలనలో బీసీల కులగణన ఎందుకు జరపలేకపోయిందో కాంగ్రెస్ సమాధానం చెప్పాలన్నారు. “రాహుల్ గాంధీ పార్లమెంటులో ముక్కు నేలకూ రాయాలంటేనే కులగణనపై మాట్లాడిన పరిస్థితి వచ్చింది” అని ఎద్దేవా చేశారు.

# నా ఊపిరి ఉన్నంతవరకు ఎర్ర జెండా నీడలో ఉద్యమిస్తా

సిపిఐ జిల్లా నాయకులు ఇందురుపాటి గోపాల్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్**

**జిల్లా ప్రతినిధి**



భారత కమ్యూనిస్ట్ పార్టీ వికారాబద్ జిల్లా పార్టీ లో చేరిన తేదీ 11/08/1990- 11/08/2025 దాదాపు 35 సంవత్సరలు పూర్తి చేసుకున్న ఎర్ర జండా పోరాట ఉద్యమకారుడు మలిదష తెలంగాణ ప్రతీక్ష ఉద్యమ నాయకుడు 35 సంవత్సరలు అన్నగారిన ప్రజలపక్షణ భూర్జీవ ప్రభుత్వాలకు ఎదురోద్ది సీ.పీ.ఐ తరపున జిల్లా ప్రజలలో స్థానం సంపాదించుకున్న జన హృదయ నాయకుడు నా ఊపిరి ఉన్నంతకాలం ఎర్ర జండా నీడలో మరెన్నో ఉహ్య మాలు నిర్మించుటకై వికారాబాద్ జిల్లాలోని ప్రజలందరి సహాకారం ఆశీర్వాదించాలని కోరుకుంటూ మీ ఇందుర్పాటి గోపాల్ రెడ్డి సీ.పీ.ఐ జిల్లా నాయకులు

# జన హృదయ నేత జన్మదినోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (ఆగస్టు 7):**

హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం లెక్చరర్స్ కాలనీ హయత్ నగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అబిమానులు పాల్గొని ఆయన చేత కేకు కట్ చేయించి, పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున రవీందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.







# మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శివ రెడ్డి పేట పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన క్రమంలో భవనంలోని డార్మెంటరీ, భోజనశాల, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. వర్షాలతో భవన లీకేజీలను చూసి విద్యార్థుల సౌకర్యార్థ కావలసిన మరమత్తు పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల యోగక్షేమాలను, వారి కావలసిన అవసరాలపై అడిగి తెలుసుకున్నారు.

ఆకస్మిక పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ , అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, ప్రిన్సిపాల్ డి. ప్రకాష్ లు ఉన్నారు.





# ఘనంగా నక్క రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త (ఆగస్టు 7):**

హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం లెక్చరర్స్ కాలనీ హయత్ నగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి పాల్గొని ఆయన చేత కేకు కట్ చేయించి, పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో డేనియల్

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాలు విద్య భోజనం వసతులను దేవరకొండ ఎంపీడీవో డానియల్ గురువారం పరిశీలించారు. దేవరకొండ మండలంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సందర్శించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ,భోజనం, వసతుల పై అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సీజనల్ వ్యాధులు లేకపోవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చేనేత వస్త్రాలను ఆదరించాలి నేతన్నలకు ఉపాధి కల్పించాలి

## చేనేత సహకార సంఘం సూర్యాపేట అద్యక్షులు కడారి భిక్షం

**నీలగిరి వార్త, సూర్యాపేట**

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలని, తద్వారా నేతన్నలకు ఉపాధి లభిస్తుందని చేనేత సహకార సంఘం సూర్యాపేట అద్యక్షులు కడారి భిక్షం అన్నారు. చేనేత సహకార సంఘం సూర్యాపేట ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కడారి బిక్షం చేనేత జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం జియో ట్యాగింగ్ నెంబర్లు ఇవ్వాలని అన్నారు. చేనేత భరోసా కార్యక్రమం అర్హులైన అందరికి ఇవ్వాలని చేనేత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేతసహకార సంఘం కోశాధికారి బాలెం ఎల్లయ్య, ఎలగాని యాదగిరి, ముషం వెంకట నారాయణ, గండూరి రమేష్, రాపోలు గిరీష్, జుంక నరసయ్య పలువురు చేనేత కళాకారులు పాల్గొన్నారు... ఈసందర్భంగా చేనేత కళాకారులను శాలువాలతో సన్మానించారు.



# భవన నిర్మాణ కార్మిక సంఘం 5వ మండల మహాసభను జయప్రదం చెయ్యండి

## సీఐటీయు జిల్లాకమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 07**

మునగాల:భవన నిర్మాణ కార్మిక సంఘం( సిఐటియు అనుబంధం 5వ మండల మహాసభను చేయపదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధ ం 5వ మండల మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీ,లు సెంట్రింగ్,రాడ్ బెండింగ్, పెయింటింగ్,ఎలక్ట్రిషన్, మార్బుల్స్,టైల్స్,మట్టి పని వారు,ఇటుక బట్టి కార్మికులు తదితర 54 రకాల వృత్తుల కార్మికులు పనిచేస్తున్నారు. సంక్షేమ బోర్డు వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో వారికి తెలియజేస్తూ కార్మికులు వారి హక్కుల కొరకు పోరాడి సాధించుకున్న చట్టాలను, నేడు కేంద్ర ం లో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ వలన కార్మిక వర్గానికి ఏ విధంగా నష్టం జరుగుతున్నదో తెలియజేస్తూ కార్మికులను ఐక్యపరుస్తూ. ఆగస్ట్ 18న జరుగుతున్న మునగాల మండల 5వ మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికు లను కోరినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, సహాయ కార్యదర్శి అల్లి నాగరాజు, షేక్ జాన్ పాషా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎంపీలు పరిమితిని మించి వైద్యం చేయరాదు

## మునగాల ప్రాథమిక వైద్య అధికారులు డాక్టర్ రవీందర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 07**

మునగాల: మండలకేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ రవీందర్, బుధవారం మండలంలో ఉన్న అన్ని గ్రామాల ఆర్ఎంపీలతో,సమీక్ష సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ, ఆర్ఎంపీలు పరిమితిని మించి వైద్యం చేసి ఇబ్బందులకు గురుభావద్దని, ప్రాథమిక చికిత్స మాత్రమే చేసి, ఇబ్బందిగా ఉన్నట్లయితే తక్షణమే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళమని చెప్పాలని ఆయనఅన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.



# చేనేత సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలి

## సంఘాల అభివృద్ధి విస్మరించిన ప్రభుత్వాలు

## చేనేతను రాజకీయ ఓటు బ్యాంకుగా చూస్తున్న ప్రభుత్వం

## వెనుకబాటుగా నెట్టివేయబడుతున్న చేనేతలు

## చేనేతల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుంది

## చేనేతల అభివృద్ధి కోసం మరో పోరాటం అవసరం

**దేవరకొండ నీలగిరి వార్త**



చేనేత కార్మికుల అభివృద్ధిని పట్టించుకోక పోవడంతో నానాటికి అందాకారంగా మారుతుందని సంఘాలు ఎన్నికలు ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వాల అసమర్ధత అని ఇదే రంగాన్ని నమ్ముకొని ఆర్థికంగా చితికి పోతున్నారని తెలిపారు. దేవరకొండ పద్మశాలి సంఘం గౌరవ సలహాదారుడు గాజుల రాజేష్ అన్నారు. జాతీయ చేనేత 11వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ చేనేత పథకాలు కార్మికులకు దరిచేరడం లేదని దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందాగా మారిందని తెలిపారు రాజకీయ పార్టీలు సైతం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని తెలిపారు చేనేత గుర్తింపు ఇచ్చినప్పటికీ 11 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించకుండా కేవలం నామమాత్రంగా చేనేత దినోత్సవాన్ని గుర్తించి గుర్తించినట్లు ఆయన తెలిపారు. కేవలం చేనేతలను ఓటు బ్యాంకుగా రాజకీయ పార్టీలు చూస్తున్నాయని అన్నారు. చేనేతల అభివృద్ధి కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత దినోత్సవానికి కమిటీలు ఏర్పాటు చేసుకొని చేనేత జాతిని గర్వపడే విధంగా చేనేత దినోత్సవాలను నిర్వహించుకోవాలని తెలిపారు.

# దేవరకొండ లయన్స్ భవనంలో మొక్కలు నాటిన లయన్స్ క్లబ్

**దేవరకొండ నీలగిరి వార్త**

పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలోని లయన్స్ భవనంలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేలాదిగా మొక్కలను ఈ వర్షాకాలంలో నాటటానికి ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. మానవాళి మనుగడకు మొక్కలే ఆధారం అని తెలిపారు. లయన్స్ సభ్యుల జన్మదినాలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య , జెడ్ సి వనం శ్రీనివాసులు, ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, డిసి చీదెళ్ళవెంకటేశ్వర్లు , శివకృష్ణ, చిలుకూరి కాశీనాథ్, ఆప్తమాలిస్ట్ హరి తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండలో జాతీయ చేనేత దినోత్సవం

## చేనేత కార్మికులను ఆదుకొని సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

## చేనేత పథకాలు కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్

**దేవరకొండ నీలగిరి వార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల అభివృద్ధి విస్మరించడం శోచనీయమని దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం గౌరవ సలహాదారులు గాజుల రాజేష్ అన్నారు.పదకొండవ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో చేనేత సహకార సంఘం భవనంలో గురువారం చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గాజుల రాజేష్ మాట్లాడుతూ కార్మికులు ఎలాంటి అభివృద్ధికి నేర్చుకోకపోవడం తద్వారా ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు ప్రభుత్వపరంగా రావాల్సినటువంటి అనేక సంక్షేమ పథకాలు చేనేత సహకార సంఘాల ఎన్నికలు లేకపోవడంతో వర్తింపజేయడం లేదని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో అన్ని రాజకీయ పక్షాలు శాసనసభ వేదికగా చేనేతలపై స్పష్టంగా వివరించాల్సినటువంటి అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు చేనేత సహకార సంఘం మేనేజర్ పులిజాల శ్రీనివాసులు ,చేనేత సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు పున్న బిక్షమయ్య, పద్మశాలి సంఘం కోశాధికారి గాజుల వినయ్ ,వనం శ్రీనివాసులు (పోస్టల్) ముశిని అంజన్, డాక్టర్.పి.జెసామ్సన్ ,దువ్వ వెంకటేష్, చేరుపెల్లి జయలక్ష్మి, చేరిపల్లి యల్లయ్య, పులిజాల రాజు, పులిజాల దిలీప్, బోడ శ్రవణ్ కుమార్ ,కుకుడాల సత్యనారాయణ , ఏషాల చంద్రభూషణ్, రావిరాల అనిల్, వనం శివ, చిట్టిపోలు సైదులు, మాకం చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.




# పురపాలక సంఘం - దేవరకొండ ఒక మార్పు - అభివృద్ధికి మలుపు

**దేవరకొండ నీలగిరి వార్త**

100 రోజుల కార్యక్రమంలో భాగంగా గౌరవ మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ గురువారం 9వ వార్డు లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు విద్యార్థిని మరియు విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త నీ వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని, వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వీధి కుక్కల ప్రవర్తన వాటి నుంచి తీసుకోవాల్సిన రక్షణ చర్యల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వచ్ఛ సర్వేక్షన్ 2024 25 లో భాగంగా మన దేవరకొండ పట్టణానికి ఉమ్మడి నల్గొండలో ప్రధమ (ఉత్తమ) ర్యాంకు రావడం జరిగింది తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న 143 మున్సిపాలిటీలలో మన దేవరకొండ మున్సిపాలిటీకి 21వ ర్యాంకు రావడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్ ఉపాధ్యాయులు మహేష్ ఉపాధ్యాయుల బృందం, మునిసిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, మున్సిపల్ స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు





# దేవరకొండ మరియు పరిసర ప్రాంత ప్రయాణికులకు శుభవార్త

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ డిపో నుండి ప్రతిరోజు నడిపే బస్సులతో పాటు అదనంగా మరొక 30 ప్రత్యేక ట్రిప్పులని రాఖీ పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగింది. దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. కావున దేవరకొండ పరిసర ప్రాంత సోదర సోదరీమణులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు, ప్రత్యేక బస్సుల్లో కూడా మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది మరియు ప్రత్యేక బస్సులలో స్పెషల్ చార్జీ అమలు చేయబడుతుంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ రమేష్ బాబు కోరారు.

# ఢిల్లీ కేంద్రంగా బంజారా భాష ఉద్యమం చేస్తాం

### బంజారా సమాజాన్ని విస్మరిస్తే ఖబర్దార్

### ఢిల్లీలో వివిధ పార్టీ ఎంపీలను కలిసిన గిరిజన సంఘాలు

### పార్లమెంట్ ఆవరణలో కేంద్రమంత్రి

### రాజ్ నాథ్ సింగ్ ని కలిసిన గిరిజన సంఘాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పార్లమెంట్ ఆవరణలో బంజారా భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని సుమారు 17 రాష్ట్రాల్లో 12 కోట్ల మంది మాట్లాడే గొప్ప భాష బంజారా భాష అని అటువంటి భాషను బ్రతికించుకోవాల్సిన బాధ్యత అంతరించిపోకుండా కాపాడాల్సిన బాధ్యత భారత పార్లమెంటు సభ్యుల పైన ఉన్నదని ప్రధానమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లేంతవరకు పార్లమెంటులో బంజారా భాషను గుర్తించేంతవరకు మా పోరాటం ఆగదని అలాగే బంజారా భాష చరిత్ర సంస్కృతి సాంప్రదాయాల పైన ఢిల్లీలో సేవాలాల్ మహారాజ్ బంజారా భాష కేంద్రం ఏర్పాటు చేయాలని అలాగే హైదరాబాదులోనూ బంజారా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కమిషన్ను సపరేట్ చేయాలని ఏ విధంగా భారతదేశంలో వివిధ రిజర్వేషన్లలో ఉన్నటువంటి బంజారాలను ఒకే రిజర్వేషన్ కింద తేవాలని చాలా పురాతనమైన సింధు నాగరికత నాటి కాలం నుండి ఎంతో చరిత్ర కలిగిన సమాజం బంజారా సమాజం అని అటువంటి సమాజాన్ని విస్మరించడం చాలా బాధాకరమని డాక్టర్ వెంకటేష్ చౌహన్ తెలపడం జరిగింది బంజారా ప్రకృతిని నమ్ముకుని జీవించే సమాజానికి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఇది మంచి పద్ధతి కాదని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్పతి నాయక్. తెలిపారు. అదేవిధంగా మా పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని రాబోయే కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ తెలిపారు. బంజారా భాషాను బంజారా యువత కాపాడుకుంటుందని మోహన్ పవర్ తెలిపారు .
ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ నాయక్..



తదితరులు పాల్గొనడం జరిగింది.

# చేనేత వస్త్రాలు ధరించి చేనేతకు భరోసా

**దేవరకొండ నీలగిరి వార్త**



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ చేరిపల్లి రాజేష్ ప్రతి వారంలో ఒకరోజు ఇంటిల్లిపాది చేనేత దస్తులను ధరిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన చేనేత దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతూ చేనేతల అభివృద్ధి కోసం చేనేత రంగాన్ని మరింత విస్తరించడం కోసం ఆయన తనవంతుగా వారంలో ఒకరోజు ఈ దుస్తులను ధరింప చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా చేరిపల్లి రాజేష్ ను పలువురు అభినందించారు.

# గ్రామీణ వైద్యుల(ఆర్.ఎం.పి) పరిధి ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

### డిప్యూటీ డిఎంహెచ్వో జయమనోహరిజి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 7**

మునగాల మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం గ్రామీణ వైద్యుడు (ఆర్.ఎం.పి)చంద్రమౌళి వైద్యశాలలో(ఫస్ట్ ఎయిడ్ సెంటర్) చికిత్స పొందుతూ బరాకతి గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో ఆ ఘటనపై నివేదిక ఇవ్వాలి అనీ డీఎంహెచ్వో ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి వైద్యశాలను పరిశీలించారు. వైద్యశాలను ఎన్ని రోజుల నుండి మునగాలలో నిర్వహిస్తున్నారు అని, కనీసం వైద్యశాలకు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అని బోర్డు కూడా లేదని హెచ్చరిస్తూ నిర్వాహకుల నుండి సమాచారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని పరిధిని మించి వైద్యం చేసి ఇబ్బందులకు గురి కావద్దని ఏదైనా ఇబ్బందికరమైన పరిస్థితిలో రోగులు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని చెప్పాలని ఆమె అన్నారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మునగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవీందర్, వైద్య సిబ్బంది సురేష్, తదితరులు పాల్గొన్నారు.





# సాయిబాబా దేవాలయం భక్తుల తీవ్ర ఆందోళన

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

హయత్ నగర్ లోని తొర్రూర్ ఎక్స్ రోడ్ సమీపంలో ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత స్వామి శివాలయంపై జాతీయ రహదారి విస్తరణ పనుల పేరుతో అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మేజర్మెంట్ చేసి, మార్కింగ్ వేసిన ఘటన భక్తుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.
దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో చేరి నిరసన వ్యక్తం చేశారు. నేషనల్ హైవే అధికారులు దేవాలయ స్థలాన్ని కూల్చివేస్తామని చెప్పినట్టు సమాచారం. అయితే, ఇంతకాలంగా భక్తుల ఆరాధనకు కేంద్రంగా నిలిచిన ఈ ఆలయాన్ని తొలగించడాన్ని భక్తులు తీవ్రంగా ఖండించారు. "ఈ ఆలయంలో గత నాలుగు దశాబ్దాలుగా నిరంతరంగా పూజలు జరుగుతున్నాయి. ఇది కేవలం ఒక దేవాలయం మాత్రమే కాదు, భక్తుల విశ్వాసానికి చిహ్నం. ఇలాంటి పవిత్ర స్థలంపై ముందస్తు సమాచారం లేకుండా అధికారుల తీరును నిరసిస్తున్నాం" అని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.
హిందూ ఆలయాలపై కక్షతీర్చుకుంటు న్నట్లుగా ఇలాంటి చర్యలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. దేవాల యాలపై దాడులు, అప్రతిష్ట కలిగించే చర్యలు పెరుగుతున్నాయని, ఇవి హిందూ సమాజాన్ని తీవ్రంగా కలిచివేస్తున్నాయని చెప్పారు. ఒకవేళ ఈ ఆలయాన్ని కూల్చివేయాలని ప్రయత్నిస్తే, పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.
ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఈ వివాదానికి పరిష్కారం చూపాలని, భక్తుల మనోభావాలను గౌరవించి ఆలయాన్ని అప్రయోజకంగా కూల్చకుండా సంరక్షించాలని కోరారు.





# ఘోర రోడ్డు ప్రమాదం అక్కడికక్కడే మహిళ మృతి

**మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 8**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగినది మద్దిరాల మండల పరిధిలోని పోలుమల్ల స్టేజి దగ్గర గురువారం మధ్యాహ్నం అందాద 1:30 గంటల సమయంలో వల్లపు సోమనరసమ్మ భర్త వీరమల్లు వయస్సు 70 సంవత్సరాలు గ్రామము అరిపిరాల మండలం తొర్రూరు తన అమ్మ గారి గ్రామమైన పోలుమలకు తల్లిని చూడడానికి వస్తుండగా కుమ్మరి కుంట్ల గ్రామం దంతాలపల్లి మండలానికి చెందిన కేతం రాజు తండ్రి వెంకన్న అతని Ts 08 GQ 2064 నెంబర్ గల కారును అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ సోమ నరసమ్మకు అక్కరివ్వగా ఆమె అక్కడికక్కడే చనిపోవడం జరిగినది సోమనరసమ్మకు ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుళ్లు ఆమె మనవడు అయిన వల్లపు మహేష్ పిటిషన్ ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై వీరన్న తెలిపారు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం వేగేశ్వరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్కూళ్ల లో జరుగుతున్న అభివృద్ధి పనులను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి గురువారం కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ ప్రభుత్వ జూనియర్ కాలేజీ 1978లో స్థాపించారని చుట్టుపక్కల ప్రాంతాల వారు ఈ కాలేజీలో చదువుకున్న వారు ఉన్నంత స్థితికి చేరుకున్నారని కాలేజీలో బిల్డింగులు పూర్తి శిథిలావస్థ సితికి చేరుకున్నాయి అని బిల్డింగ్ నుండి నీరు కారుతుందని పేద విద్యార్థులకు మినిమం సౌకర్యాలు కల్పించాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు నియోజకవర్గంలో ఉన్న దాతల సహకారంతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఫ్యాన్లు, లైట్లు,మంచినీటి సదుపాయం కల్పించామని వాటర్ కారే బిల్లింగ్ లను తొందర్లోనే రిపేర్ చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి తెలుగుదేశం పార్టీమండల పార్టీ అధ్యక్షులు నామా పరమేష్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని, సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్,, కైకాల శ్రీనివాస్, కాకర్ల సత్యేంద్ర కాలేజీ ప్రిన్సిపాల్ గరగ శ్రీనివాస్, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బాలామణి ఉపాధ్యాయులు స్థానిక తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మిర్యాలగూడ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమత

**మిర్యాలగూడ/ ఆగస్టు 7/ నీలగిరి వార్త**

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇస్లాంపురం సెక్టార్ ,ముత్తిరెడ్డి కుంట –III .. అంగన్వాడీ కేంద్రం పరిధిలో..సిడిపిఓ మమత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ రేఖల.మమత మాట్లాడుతూ గర్భిణీ లకు, బాలింతలకు లబ్ధిదారుల యొక్క కుటుంబ సభ్యులకు గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలని, తగిన ఆరోగ్య పరీక్షలను చేయించుకొని ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.అదేవిధంగా గర్భిణీ స్త్రీలు నార్మల్ డెలివరీ అయ్యే విధంగా తగు జాగ్రత్తలు పాటించాలని, సిజేరియన్ లు చేయించుకోవడం వలన కలిగే ఇబ్బందులను గురించి, నార్మల్ డెలివరీ వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా గర్భిణీ ప్రసవించిన తర్వాత బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని,బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వలన రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటారని తెలపడం జరిగింది. అదేవిధంగా 6 నెలలు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని ,6 నెలల తర్వాత తల్లిపాల తోపాటు అదనపు ఆహారాన్ని అందించాలని తెలపడం జరిగింది. అదేవిధంగా గర్భిణీలు ఎటువంటి జంక్ ఫుడ్స్ కానీ, కూల్ డ్రింక్స్ కూడా తీసుకోకూడదు అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నాగమణబ్లాక్ కో ఆర్డినేటర్ కవితఅంగన్వాడీ టీచర్స్ , నాగమణి రెహనా, అంజలీదేవి హైమావతి,సైదమ్మ..గర్భిణీ స్త్రీలు, బాలింతలు పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మాడుగుల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం జరుగుతుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ గోవింద తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండారు సత్యనారాయణ హాజరవుతారని తెలిపారు.



# తక్కలపల్లి దయాకర్ తల్లి అంతిమ యాత్రలో పాల్గొన్న

## రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ వన్నాల వెంకట రమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన తక్కళ్ళపల్లి దయాకర్ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) తల్లి గారైన వనదేవత నిన్న రాత్రి మృతి చెందాగ ఆమె అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వీరితో పాటు స్థానిక మాజీ సర్పంచ్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, బిజెపి జిల్లా నాయకులు మాదాసు రాజు , యువ మోర్చా మండల అధ్యక్షులు పెందుట మహంత్ ఇతరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఉదయం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో నిర్వహించే వేడుకల్లో జండా వందన కార్యక్రమాన్ని అవసరమైన అన్ని ఏర్పాట్లు, వేదికను అలంకరించాలని ఆదేశించారు.కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఇతర అతిధులకు వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు.తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ లో రైన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన సాధించిన ప్రగతిని చాటి చెప్పాలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్లను, ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగేలా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారి ను ఆదేశించారు. అంబులెన్స్ అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆయా శాఖలలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు గడువులోగా అందించాలన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, డి జెడ్ పి, సిఈ ఓ రామిరెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిఆర్ డి ఓ కౌసల్యాదేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ సి కే మాదా శిశు ఆరోగ్య దావాఖానలో తల్లిపాల వారోత్సవాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సి కె ఎం మాతా శిశు ఆరోగ్య ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై తల్లిపాల విశిష్టతను వివరించారు. అనంతరం సికె ఎం ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేరుగాగర్భిణులకు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి పారిశు ధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.

జెడ్పి సీఈఓ రామిరెడ్డి,డి డబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఫార్మసీ చట్టాలను అమలు చేయండి

**మందులు ఉన్న ప్రతీ చోట ఫార్మసీ ఆఫీసర్ల ను నియమించాలి.**

**యం హెచ్ యస్ ఆర్ బి లో పెండింగ్ లో ఉన్న 732 పోస్ట్ల వెంటనే రిజల్ట్ ఇచ్చి ఉత్తర్వులు ఇవ్వాలి.**

**హెల్త్ మినిస్టర్ కు విజ్ఞప్తి.**

**స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షుడు యం. గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జి జి హెచ్, మహబూబ్ నగర్ నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు కందకట్ల శరత్ బాబు, రాష్ట్ర కోశాధికారి యాదయ్య , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జలిగామ అశోక్ ,పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుచూ ఫార్మసిస్ట్స్ గత 40సం. లుగా ఎంతో ఆశ తో ఎదురు చూస్తున్న "ఫార్మసీ ఆఫీసర్" కళ నెరవేర్చిన ముఖ్యమంత్రి కి, హెల్త్ మినిస్టర్ కు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి డా.క్రిస్టినా జడ్ చోంగ్తె కు, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా. బి. రవీంద్ర నాయక్ గారలకు స్టేట్ ఫార్మసీ ఆఫీసర్స్ అందరి పక్షాన 'హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేయుచున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫార్మసీ ఆఫీసర్స్ కేక్ కట్ చేసి,స్వీట్స్ పంచుకుంటూ సంబురాలు చేసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు.ఫార్మసిస్ట్ ల అన్ని సమస్యలు పరిష్కారం కొరకు, ఫార్మసీ ఆక్ట్ 1948,,సెక్షన్ 42 అమలు చేయాలని, మందులు ఉన్న ప్రతీ చోట ఫార్మసీ ఆఫీసర్స్ ని నియమించాలని,ఫార్మసీ ఆఫీసర్స్ ప్రధాన సమస్యలైన.భస్తీ ధవఖానాల్లో ఫార్మసీ ఆఫీసర్స్ ను నియమించాలని, పల్లె ధవా ఖానాల్లో ఫార్మసీ ఆఫీసర్స్ ను నియమించాలని, ప్రతి జిల్లా లో డి వి ఎల్ యం లలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ లను నియమించాలని,ప్రతి జిల్లా డి. యం. హెచ్.ఓ ఫార్మసీ స్టోర్స్ లో రెగ్యులర్ ఫార్మసీ ఆఫీసర్స్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్ లు మంజూరు చేయాలని,ప్రతి జిల్లా టీచింగ్ ఆసుపత్రు లలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్ రెండు పోస్టులు, జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ రెండు పోస్ట్ లు, మరియు ఫార్మసీ ఆఫీసర్స్ పన్నెండు పోస్ట్ లు మంజూరు చేయాలని, స్టేట్ లెవెల్ లో ఫార్మసీ డైరెక్టర్ ఆఫీస్ ఏర్పాటు చేసి అందులో డైరెక్టర్ ఆఫ్ ఫార్మసీ పోస్టు, అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ ఫార్మసీ పోస్టు శాంక్షన్ చేయాలని, జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ పోస్ట్స్ అన్ని జిల్లాల్లో ని టీచింగ్ ఆసుపత్రులలో కాళీ గా ఉన్నాయని, లిఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రభుత్వము ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం 13సం. లు సర్వీస్ పూర్తి చేసిన ఫార్మసీ ఆఫీసర్ లకు సీనియారిటీ ప్రకారం ఖాళీ గా ఉన్న జిల్లా ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్ లలో నియమించాలని ముఖ్యమంత్రి కి, హెల్త్ మినిస్టర్ కి విజ్ఞప్తి చేశామని మన ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఫార్మసీ ఆఫీసర్స్ ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు, ఫార్మసీ చట్టాలు అమలు చేయుటకు త్వరలో స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ని, హెల్త్ మినిస్టర్ ని కలిసి రీప్రజెంటేషన్ ఇచ్చి మాట్లాడి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయుటకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పీ ఆర్ సీ లో కూడా మెరుగైన జీత భత్యాలు రావడానికి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గారితో కమిటీ చైర్మన్ గారికి రికమెండ్ చేయించి నామని కాబట్టి ఈసారి మంచి వేతనాలు వస్తాయని ఆశిస్తున్నామని తెలిపారు.యన్ హెచ్ యం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, వివిధ ఏజెన్సీ ల ద్వారా పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ అందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం నకు పలు దపాలుగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అని త్వరలో నే అందరికీ ప్రభుత్వం నుండి మంచి నిర్ణయం వెలుబడు తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు లో చాలా కాలంగా పెండింగ్ లో ఉంచిన ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్లు వెంటనే ప్రొవిజనల్ లీస్ట్ ప్రకటించి ఉత్తర్వులు ఇవ్వాలని కోరినారు.ఈ సందర్భంగా ఫార్మసీ ఆఫీసర్ జీ. ఓ




రావడానికి అను నిత్యం నా వెన్నంటి ఉండి మాకు సహకారం అందించిన స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు,ప్రధాన కార్యదర్శి జె. సురేష్, కోశాధికారి యాదయ్య, గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సలహా దారులు అహ్మద్ ఉల్లా ఖాన్, ముత్తార్ మోహినూద్దీన్ మరియు రాష్ట్ర కార్య వర్గ సభ్యులకు, అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు మాట్లాడుచూ ప్రతీ పీ. హెచ్.సీ లో ముగ్గురు ఫార్మసీ ఆఫీసర్స్ ని నియమించాలని,ప్రతీ ఫార్మసీ ఆఫీసర్ కు అతడి సర్వీస్ లో కనీసం మూడు ప్రమోషన్స్ ఇవ్వాలని,ఇన్ సర్వీస్ ఫార్మసీ ఆఫీసర్ ల కు వారి విద్యార్హతల ఆధారంగా డైటిసీయన్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, డ్రగ్స్ అనాలస్ట్ పోస్ట్ లలో ప్రాధాన్యత కల్పించాలని,ఫార్మసీ ఆఫీసర్స్ కు న్యాయం చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు యం. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ ఆఫీసర్ రావడానికి అహర్నిశలు కృషి చేసి ముఖ్యమంత్రి ని, హెల్త్ మినిస్టర్ ని, ప్రిన్సిపల్ సెక్రటరీ ని స్వయంగా కలిసి రీప్రజెంటేషన్స్ ఇచ్చి ఒప్పించి 14 నెలలు కాలం లోనే ఫార్మసీ ఆఫీసర్ గా పేరు మార్పు చేయించి జీ.ఓ తీసుకు వచ్చిన స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ మరియు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షులు యం. గోవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రాఘవేందర్, కోశాధికారి. యుగంధర్. ఉపాధ్యక్షులు 1.వెంకటేష్, 2.శేఖర్, 3.జ్యోతి,వర్కింగ్ ప్రెసిడెంట్స్..జనార్దన్ గౌడ్, హన్మంత్,జాయింట్ సెక్రటరీ లు.. అశోక్ రెడ్డి, శ్రీనాద్, భీమయ్య.ఆర్గనై జింగ్ సెక్రెటరీలు.. స్వామి, కిరణ్ కుమార్,ఉమెన్స్ వింగ్.పుష్ప కుమారి, దుర్గ మల్లేశ్వరి, సభిత, సత్య రాణి, పరిమళ రాణి.ఇ. సి. మెంబెర్స్.. శ్రీనివాస్, గోపినాథ్, గౌరవ అధ్యక్షులు.. రామక్రిష్ణ, శ్రీనివాస్ రెడ్డి. చీఫ్ అడ్వాజర్స్.. రాధా భాయి, జయప్రకాశ్ ఎన్నికై నారు.ఈ కార్యక్రమం లో నగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సురేష్, శ్రీనివాస్ సెక్రటరీ, రాజశేఖర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వినర్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు శ్రీనివాసులు, వినోద్ కుమార్, రవి, బాలరాజ్, రాజన్న, కుమార్, అనిత, మాధవి, రజిని, అనురాధ,అశోక్ రెడ్డి, బస్వా రాజు, భీమయ్య,హన్మంత్, శ్రీనివాస రెడ్డి,సూర్య కాంత్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, ప్రసాద్,సురేష్, రాజన్న, రాఘవేందర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల ఫార్మసి ఆఫీసర్స్ నాయకులు ప్రసాద్, హనుమంత్, అశోక్ రెడ్డి,కుమార్, పుష్ప కుమారి, జ్యోతి, శ్వేత, రాధిక, శాంతి, సంధ్యారాణి, భాగ్య రేఖ, అనిత, స్వామి, శిరీష, గౌరి, ఇతర ఫార్మసీ ఆఫీసర్స్ అత్యధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర నాయకుల ను ఘనంగా సన్మానించి, ఈ సభను విజయవంతంగా నిర్వహించారు.

# వినాయక చవితి ఉత్సవాలకు ముహూర్త రాట

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రంలోని స్వయంభు దేవాలయాలు అన్నింటిలో చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు చేతుల మీదుగా గురువారం రాట ముహూర్తం చేశారు. స్వయంభు సన్నిధిలో ప్రతి ఏటా నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాల లకు చోడవరం తో పాటు చుట్టుపక్కల పట్టణాలు నగరాల నుండి భక్తులు ప్రముఖులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటూ ఉంటారు. అసాధ్యమైన తలచిన కార్యం నిర్విఘ్నంగా కొనసాగేందుకు, కోరిన వారికి కొంగు బంగారమై కోర్కెలు తీర్చే తీర్చే స్వామిగా కార్యసిద్ధి వినాయకుడిగా ఇక్కడి స్వయంభువుని భక్తుల పిలుస్తూ ఉంటారు. గణపతి నవరాత్రుల ఉత్సవ రాట కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, ఆలయ చైర్మన్ పసుమర్తి సాంబశివరావు, కార్యనిర్వహణాధికారి, ఎస్.వి.వి సత్యనారాయణ మూర్తి, భక్తులు, దాతలు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, సేవకులు పాల్గొన్నారు.



# చోడవరం పిఎసిఎస్ అధ్యక్షుడిగా మూలునాయుడు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



చోడవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పిఎసిఎస్ నూతన అధ్యక్షుడిగా జనసేన పార్టీకి చెందిన గూనూరు మూలు నాయుడు నియమితులైనట్లు జనసేన పార్టీ కార్యాలయ వర్గాలు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జనసేన చోడవరం మండల పార్టీ అధ్యక్షుడు గా మూలునాయుడు అందిస్తున్న సేవలకు ప్రతిఫలంగా పిఎసిఎస్ అధ్యక్ష పదవి కట్ట పెట్టినట్లు బోగట్టా. పార్టీ వర్గాలు జనసేన అభిమానులు కూటమి నేతలు గూనూరు మూలు నాయుడుకు అభినందనలు తెలిపారు.

# లొట్టి త్రినాథ్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ శ్రావణ్ కుమార్

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి



భూ తగద గొడవల్లో తీవ్రంగా గాయపడి పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెదేపా సీనియర్ నాయకులు లొట్టి త్రినాథ్ ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాడేరు జిల్లా ఆసుపత్రి వెళ్ళి పరామర్శించి మనోధైర్యం ఇచ్చి వైద్య అధికారులతో మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. త్వరగా కోలుకునే విధంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్ వారికి ఆదేశించారు. మీడియా తో మాట్లాడుతూ పెదబయలు మండల కేంద్రంలో తన నివాస గృహం ఆవరణంలో భూ తగాదా పేరుతో లకేయి పుట్టు గ్రామానికి చెందిన వారు దాడి చేసి విచక్ష రహితంగా తలకు తీవ్రమైన గాయం అయ్యేటట్లు దాడి చేశారని, రక్తపు మడుగులో పడి కొట్టుమిటడి ప్రాణాపాయం నుండి తప్పించు కొన్నారని ప్రస్తుతం పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని అన్నారు, తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబానికి ఎలా వేళల అండగా ఉంటుందని, దాడికి పాల్పడ వారిని కటినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి గూడ సర్పంచ్ గ్యాన ప్రకాష్ స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు క్లస్టర్ ఇంచార్జ్ మురళి యూనిట్ ఇంచార్జి జక్కయ్య పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ముదిగొండలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం - ప్రజల ఆవేదన

**ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 7.**

ముదిగొండ: మండల కేంద్రమైన ముదిగొండ మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వీధిలైట్లు వెలగకపోవడం, ఖాళీ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, దుర్గంధభరితంగా మారిన మురుగు కాలువలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

### వీధిలైట్లు లేక ఇబ్బందులు:

గ్రామంలో చాలా ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగడం లేదని ప్రజలు చెబుతున్నారు. దీంతో రాత్రిపూట రాకపోకలు కష్టంగా మారిందని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారని తెలిపారు. ఇదే అదునుగా చేసుకొని, దొంగతనాలకు అవకాశం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### మురుగు కాలువలు, దోమల బెడద:

గ్రామంలోని మురుగు కాలువలు పూడికతో నిండిపోయి మురుగు నీరు నిలిచిపోతోంది. ఈ నీరు దుర్వాసనతో కూడి దోమలకు నిలయంగా మారింది. దీంతో ప్రజలు విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. గతంలో వారానికి ఒకసారి బ్లీచింగ్ చల్లించేవారు, కానీ ఇప్పుడు ఆ పదం కూడా మర్చిపోయారని ప్రజలు విమర్శిస్తున్నారు.

### ఖాళీ స్థలాల్లో చెత్త, పాముల భయం:

గ్రామంలోని ఖాళీ ప్రదేశాలు చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. రాత్రి వేళల్లో ఈ ప్రాంతాల్లో పాములు సంచరిస్తున్నాయని, దీంతో చిన్నపిల్లలను బయటకు పంపించాలంటే భయంగా ఉందని తల్లిదండ్రులు చెబుతున్నారు. గతంలో పిచ్చి మొక్కలకు కలుపు మందు కొట్టించేవారు, ఇప్పుడు అది కూడా చేయడం లేదని ప్రజలు అంటున్నారు.

### నిధుల కొరతతో పనులు నిలిపివేత:

ఈ సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తే నిధులు లేవని, బ్లీచింగ్ అందుబాటులో లేదని సమాధానం ఇస్తున్నారని ప్రజలు తెలిపారు. బావులలో బ్లీచింగ్ వేయడం కూడా మానేశారని, దీనివల్ల తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
అందువల్ల జిల్లా అధికారులు ఈ సమస్యలపై వెంటనే స్పందించి, ముదిగొండ గ్రామ పంచాయతీలో వీధిలైట్లు, పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, ప్రజల ఆరోగ్యానికి భద్రతకు భరోసా కల్పించాలని ముదిగొండ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





# పైడిపల్లి రెండు పడక గదులను పరిశీలించిన

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పట్టణంలోని 3వ డివిజన్ పైడిపల్లిలో రెండు పడక గదుల భవన సముదాయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు.
ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ లలో ఆర్ అండ్ బి శాఖచే చేపడుతున్న మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. వేగవంతంగా పూర్తి చేసి దివ్యంగ లబ్ధిదారులకు అందించుటకు సిద్ధం చేయాలనీ అన్నారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్మించిన అంతర్గత రోడ్డును కలెక్టర్ పరిశీలించి, ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటి గ్రినరిని పెంచుటకు బల్దియా ఉద్యనవనాల అధికారినకు పలు సూచనలు చేశారు. ఈ ప్రాంత ప్రక్కకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఎన్పిడిసిల్ ఎస్ ఈ గౌతమ్ రెడ్డి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజెందర్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, తహశీల్దార్ ఇక్బాల్, తదితరులు ఉన్నారు.



# నేడు రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం



ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ.

బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్ల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ బాలసముద్రం లోని రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.గురువారం హనుమకొండ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయనున్నామని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ ల వారీగా తాగునీరు, విద్యుత్తు, శానిటేషన్ సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నీటి పన్ను వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించండి

## నగర మేయర్ గుండు సుధారాణి

### రెవెన్యూ అధికారులు సిబ్బంది తో నీటి పన్ను వసూళ్ల పై సమీక్ష

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నీటి పన్ను వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ అధికారులు సిబ్బంది తో నీటి పన్ను వసూళ్ల పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పి ఓ ఎస్ మిషన్ లకు ట్రాకింగ్ వ్యవస్థ ఉంటే ఐసిసి కేంద్రానికి అనుసంధానం చేయాలని వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా భువన్ సర్వే చేపట్టాలని ,గత 5 సం.ల నుండి పేరుకు పోయిన రూ.48 కోట్ల నీటి పన్ను లు బకాయిల ను ఆయా ప్రాంతాలు, బిల్.కలెక్టర్ ల వారిగా వసూళ్లు చేపట్టాలని కమర్షియల్ నల్లా కనెక్షన్ లను గుర్తించి వాటి బకాయిలు వసూళ్ళు చేయాలని నీటి సరఫరా కు సంబంధించి కార్పొరేషన్ ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజు 300 మంది పన్ను బకాయిదారుల ను గుర్తించి వారికి ఫోన్ కాల్స్ చేసి పన్నులు చెల్లించేలా చూడాలని మేయర్ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఆర్ ఓ లుశ్రీనివాస్ షహజాది బేగం ఐ టి మేనేజర్ రమేష్ ఆర్ ఐ లు బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు.
కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.




# పోశాల సారంగపాణి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పోశాల సారంగపాణి గారు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించి, వారి కుమారులైన యోగా గురువు శ్రీనివాస్ గురూజీని, బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి పోశాల సురేష్ ను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వారి వెంట స్థానిక మాజీ సర్పంచ్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు , యువమోర్చ మండల అధ్యక్షులు పెండోట మహంత్ ఇతరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం హైదరాబాద్ లోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన చేనేత హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ కం సేల్ కార్యక్రమ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కో-ఆపరేషన్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు తో కలిసి హాజరైన నగర మేయర్ గుండు సుధారాణి.



# శ్రీ రాజరాజేశ్వర ట్రాలీ ఆటో యూనియన్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

## సిఐటియు జిల్లా కన్వీనర్ కడారి రాములు ఆధ్వర్యంలో సన్మానం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో యూనియన్ అధ్యక్షులు వావిలాల దుర్గయ్య ఉపాధ్యక్షులు తోట కనకయ్య క్యాషియర్ చిదురాల లక్ష్మణ్ రైటర్ జక్కుల మహేష్ యాదవ్ కు సిఐటియు జిల్లా అధ్యక్షులు కడారి రాములు శాలువాతో సన్మానించి ఈ సందర్భంగా ట్రాలీ ఆటో డ్రైవర్లకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వాహనాలు టాక్సీలు గాని విధించే ఫైన్లు గాని ఎక్కువగా వేసి వారికి అధిక భారం వేయకుండా వారిని ఆదుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు విక్రమ్ నరసయ్య శంకర్ పోశయ్య ఎంకటి వావిలాల ఎల్లయ్య వావిలాల నవీన్ అంతగిరి యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# వట్టేంల శాత్రజుపల్లి అంగన్వాడీ సెంటర్ లో తల్లి పాల వారోత్సవాలు”

## సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన “తల్లిపాలు వారోత్సవం”

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ వట్టేంల శాత్రజుపల్లి గ్రామంలలో ఐసీడీఏస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో జరిగిన “తల్లిపాలు వారోత్సవం” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలోనితల్లులు పాలిచ్చే స్త్రీలు మరియు యుక్తవయస్సు బాలికలకు తల్లి పాల ప్రాముఖ్యతను చెప్పడంకొలొస్ట్రమ్ (మొదటి పాలు) యొక్క వివరణ మరియు దానిలో విటమిన్లు (ఏడిఈకే) మరియు రోగనిరోధక శక్తి కోసం ప్రతిరోధకాల సమృద్ధిగా ఉంటుంది శిశువులకు మొదటి ఆరు నెలలు నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు ఇచ్చట సూపర్వైజర్ సరిత అంగన్‌వాడీ టీచర్లు మంద జ్యోతి శాత్రజుపల్లి టీచర్లు అరుణ జ్యోతి ఎంపీపీఎస్ స్కూల్ హె ఏం ఉమా వివో సభ్యులు ఆశా వర్కర్లు తల్లులు గర్భిణీ స్త్రీలు ఆయా తదితరులు హాజరయ్యారు.








# రానున్న బీసీ రాజ్యాధికారంలో మహిళల పాత్ర కీలకం

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు అక్క తమ్ముడు అన్న చెల్లెలు ప్రేమానుబంధాలు గుర్తుండేలా రక్షాబంధన్ వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు నాగారం కొమరవ్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రజలను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు మ్యాకల పరశురాములు బీసీ మండల నాయకులు (సోదరులు) ముఖ్యఅతిథులుగా హాజరై బీసీ ఐక్యత మహిళల సామాజిక–రాజకీయ పాత్రపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాగారం కొమరవ్వ మాట్లాడుతూ“బీసీ హక్కుల సాధనలో మహిళల పాత్ర అత్యంత కీలకం. ఈ రాఖీ పండుగను పురస్కరించుకుని మహిళల మధ్య బంధాన్ని మరింత బలంగా తీర్చిదిద్దాలి. రేపటి బీసీ రాజ్యాధికారంలో మహిళల పాత్ర గొప్పదిగా ఉండాలి” అని అన్నారు మహిళా నాయకులు తమ సోదరులకు రాఖీలు కట్టి, ప్రేమ ఆత్మీయత బాధ్యతల బంధాన్ని పరస్పరం పంచుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు బీసీ సంఘాల ప్రతినిధులు యువత మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారూ





# 10వ జాతీయ ఓబీసీ మహాసభలో జిల్లా నాయకులు

## నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త

ఈ సందర్భంగా నీల నాగరాజు మాట్లాడుతూ గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ నాయకులు హాజరవడం జరిగిందన్నారు.దేశంలో మొదటిజ్ సారి మండల కమీషన్ సిఫార్సులైన ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7 రోజున ప్రతీ సంవత్సరం దేశంలోని అన్ని ఉద్యమ శక్తులు ఈ మహాసభను పెద్ద ఎత్తున జరుపుకోవడం జరిగిందని అన్నారు.అలాగే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వంచే చట్టపరంగా అమలు చేసే వరకు ఉద్యమించి సాధించుకుంటామని తెలిపారు.చట్టసభల్లో బీసీ మహిళలకు ప్రత్యేక కోట ద్వారా బేషరతుగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ హన్స్రాజ్ గంగారామ్,మానిక్ రావ్ ఠాక్రే,కేంద్ర,రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు.కార్యదర్శి నాగరాజ్ గౌడ్, ఉపాధ్యక్షులు అజయ్,గోవర్ధన్, శ్యామ్,దయాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త

కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ని గురువారం నాడు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని మౌలిక వసతులను మరియు రోగులకు అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు.. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనానికి విద్యుత్ సరఫరా గురించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు అలాగే నీటి వసతి కల్పన గురించి కల్పించుట గురించి కావలసిన ఏర్పాట్లు చేయాలని గ్రామ కార్యదర్శిని మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించినారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.రాత్రి వేళల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన సముదాయ ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు వారిని ఆదేశించారు...ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్ లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు..కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించినారు..ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్, జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభు దయా కిరణ్ మరియు మండల వైద్యాధికారి డాక్టర్ జోహార్ ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.








# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిది: నీలగిరి వార్త

కామారెడ్డి పట్టణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని రాజా నగర్ కాలనీలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా బెస్ట్ మెట్ వరకు నిర్మాణం పూర్తయినదానికి బిల్లులు మంజూరు అయ్యాయా?ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారును అడిగి ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం ఉచితంగా ఇసుక, మొరం అందజేస్తదని రవాణా ఖర్చులు పెట్టుకొని వాటిని తీసుకుని వచ్చి నాణ్యతగా ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు. నిర్మాణం పూర్తయిన ఇంటి వివిధ స్టేజీలను బట్టి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక, మొరం, ఇతర నిర్మాణ సాగుమాగ్రికి ఎలాంటి సమస్య తలెత్తకుండా రెగ్యులర్గా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి లను ఆదేశించారు. మార్కౌట్ చేసి నిర్మాణం ప్రారంభమైన అన్ని ఇందిరమ్మ ఇంట్లో వేగంగా నిర్మాణం పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తదితరులు ఉన్నారు.



# మహిళా డైరీ సహకార సంఘాలు ఏర్పాటు కై చర్యలు

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని అర్జునగిరి రైతు సేవ కేంద్రంలో మహిళా డైరీ సహకార సంఘాలు ఏర్పాటుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అర్జునగిరి లో ఉన్న మహిళా పాడి రైతులందరికీ అవగాహన సదస్సు గురువారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా డైరీ సహకార సంఘాల నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు అసిస్టెంట్ డైరెక్టర్ చోడవరం , డాక్టర్ వి . చిట్టి నాయుడు అసిస్టెంట్ డైరెక్టర్ వి.మాడుగుల , డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ మణి లక్ష్మణ్, రాజేష్ ఏపీ డి డి సి ఎఫ్ మేనేజర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా డైరీ సహకార సంఘాలు ఎలా ఏర్పరుచుకోవాలో అవగాహన కార్యక్రమంలో వాటి లాభాల పై వివరించారు.ప్రభుత్వం ఆసక్తి గల మహిళా పాడి రైతు సభ్యులతో మహిళా డైరీలు ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తుంది. కనీసం 11 మంది మహిళా పాడి రైతులు మొదలుకొని ఎంత మందైనా మహిళలు ఒక గ్రూపుగా ఏర్పడి గ్రామంలో పాలు సేకరించి వారికి నచ్చిన డైరీలకు (విశాఖ డెయిరీ / హెరిటేజ్ / తిరుమల / అమూల్ / దొడ్ల డెయిరీ కి సరఫరా చేసుకోవచ్చు. దీని కోసం ప్రభుత్వం పాలు కొలత చేయుటకు 2 లక్షలు విలువైన పరికరాలు సరఫరా చేస్తుంది. సభ్యులలో ఒకరిని కార్యదర్శిగా నియమించుకోవచ్చు. ఆసక్తి గల మహిళా పాడి రైతులు దగ్గరలోని పశు వైద్యశాలలోగాని రైతు సేవాకేంద్రంలో గాని సంప్రదించవలెను. ఈ కార్యక్రమం సర్పంచ్ బి రమాదేవి అధ్యక్షతన ఎంపీటీసీ పి. అమ్మతల్లినాయుడు , మాజీ ఎంపీపీ గణపతి ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్ లో సంస్కృతి దినోత్సవం రక్షాబంధన్ వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం లో శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వేములవాడలో సంస్కృతి దినోత్సవం మరియు రక్షాబంధన్ మరియు హయగ్రీవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమేష్ త్రివేది గర్శకుర్తి వెంకటేశ్వర్లు సామల మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ సంస్కృత భాష ప్రాచీన భాష అని సంస్కృత భాష ప్రపంచ భాషలు అన్నింటికి తల్లి భాష వంటిది అని వివరించడం జరిగింది రక్షాబంధన్ గురించి మాట్లాడుతూ ఒకరికి ఒకరు రక్ష అని అందరం కలిసి మన దేశానికి రక్ష అని రక్షాబంధన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పడం జరిగింది. అలాగే హయగ్రీవ జయంతి గురించి తెలుపుతూ విద్యా బుద్ధులకు అధిపతి హయగ్రీవమని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు మాతాజీలు విద్యార్థిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు అని పాఠశాల ప్రధానా చార్యులు రాంప్రసాద్ తెలుపారు.








# జగిత్యాల బస్టాండ్ మార్కెట్ ఏరియా అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం జగిత్యాల బస్టాండ్ మార్కెట్ ఏరియా సెంటర్ లో సీడీపీఓ సౌందర్య సుప్రవైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడీ టీచర్ శోభరాణి రజిత ఆద్వర్యంలో గర్భవతులకు బాలంతలకు కిశోర బాలికలకు మరియు మహిళలలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది కార్యకమం నిర్వహిచండం జరిగింది పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశా వర్కర్ ఆంగన్వాడి టీచర్లు శోభారాణి రజిత అంగన్వాడీ టీచర్ ఏఎల్ఎంఎస్సీ కమిటి సభ్యురాలు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గోనడం జరిగింది





# రిజర్వేషన్లను సాధిస్తామన్న కాంగ్రెస్ రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక అమలు చేస్తామనడంతో బిల్లుల ఆమోదం 2029 వరకు లేనట్లేనా?

## జనాభా దామాషాపై రిజర్వేషన్లు కల్పించడం బీసీల హక్కు! రాజకీయ పార్టీల భిక్ష కాదు

### పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంకై నిన్నటి రోజున డిల్లీలో సీఎంతో సహా పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ధర్నా చేపట్టడం హర్షనీయమని కేంద్రం మెడలు వంచైనా బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పొందేలా చేస్తామన్న కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యాక బిల్లుల ఆమోదం లభిస్తుందని పలువురు కాంగ్రెస్ నేతల ప్రసంగాల్లో తెలుపడంతో 2029 వరకు బీసీ రిజర్వేషన్ బిల్లులు పెండింగ్లో ఉండాల్సిందేనా అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ సందేహాన్ని వ్యక్త పరిచారు.ఈడబ్లూఎస్ రిజర్వేషన్లలో అగ్రకుల ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చిన మీరే బీసీ ముస్లిం దగ్గరకు వచ్చేసరికి మతపరమైన రిజర్వేషన్లు ఎలా అగునని,బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడం బీసీల ఎంత జనాభకంత రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను పొలాస నరేందర్ డిమాండ్ చేశారు అఖిలపక్షంతో బీసీ సంఘాలతో మేధావులతో సామాజికవేత్తలతో న్యాయనిపుణులతో ప్రొఫెసర్లతో రిటైర్డ్ న్యాయమూర్తులతో మరొక మారు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాను నిర్వహించి ప్రధానిని రాష్ట్రపతిని కలవాలని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం పక్షాన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సిఎం కి విజ్ఞప్తి చేశారు.

# ఔట్ సోర్సింగ్ ఏజెన్సి కన్సెల్టన్సిలకు సూపర్ వైజర్ బూర్ల లక్ష్మినారాయణ పై కేసు నమోదు

## కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ రీజినల్ జాయింట్ కమీషనర్ రామకృష్ణారావు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిది**

శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానము వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా 06ఆగస్టు రోజున సాక్షి తెలుగు వార్తా దిన పత్రికయందు వచ్చిన "రూ.2 లక్షలిస్తే గుడిలో కొలువు" అనే శీర్షికన వచ్చిన వార్తా కథనము పై తెలుపునది ఏమనగా దేవాలయములందు ఔట్ సోర్సింగ్ ఏజెన్సిల ప్రతినిధులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా ఒక ఆడియో క్లిప్ప సోషల్ మీడియాయందు సర్క్యులేట్ కాబడుచున్నట్లుగా ఈ కార్యాలయము దృష్టికి వచ్చినది. అట్టి ఆడియో క్లిప్ ను దేవస్థానమునందు పనిచేయు ఔట్ సోర్సింగ్ సిబ్బందితో సంప్రదించి విచారించగా అట్టి ఆడియో క్లిప్ నందు గల గొంతు ఈ దేవస్థానమునకు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సరఫరా చేయు ప్రణయన్ హౌస్ కీపింగ్ సెక్యూరిటి సర్వీసెస్ శాన్వి సర్వీసెస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సి మరియు శివ బాలాజి కన్సెల్టన్సిలకు సూపర్ వైజర్ గా వ్యవహరిస్తున్న బూర్ల లక్ష్మినారాయణదిగా భావించి కార్యనిర్వహణాధికారి ఆదేశముల మేరకు స్థానిక వేములవాడ పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ఐఆర్ బుక్ చేయడము జరిగినది తదుపరి వార్తా పత్రిక నందు వచ్చిన వార్తకు కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ రీజినల్ జాయింట్ కమీషనర్ ఎం రామకృష్ణారావు మరియు డిప్యూటి కమీషనర్ టి.వెంకటేష్ రాజన్న ఆలయ ఈవో రాధాబాయి ఇట్టి విషయమై విచారణ చేసి రిపోర్టు సమర్పించుటకు ఆదేశించగా వారు 06 ఆగస్టు రోజున దేవస్థానమునకు వచ్చి విచారణ జరిపి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ బుక్ చేయడము జరిగినది అని తెలిపారు.



# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేద్దాం

## - రాష్ట్ర జీ సీ సీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అల్లూరి జిల్లా పర్యటనను విజయవంతం చేద్దామని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా కేంద్రం వంజంగిలో ఆగస్టు 9 నా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతంలో గిరిజనులతో కలసి ఆదివాసీ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందందాయకం అన్నారు.ఆదివాసీ ప్రాంత ప్రజల కోసం నాడు స్వర్గీయ ఎన్టీ రామారావు 275జీవో ద్వారా గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాడు జీవో నెంబర్ 3 ఇచ్చి ఉద్యోగాలు కల్పించిన ఘనత టిడిపి కే దక్కుతుందన్నారు.ఆదివాసీ అభివృద్ధి సంక్షేమం కోసం ఆలోచించే నాయకుడు చంద్రబాబు నాయుడు రాక కోసం ఆనంద సంతోషాలతో ఆదివాసీ ప్రజానీకం ఉన్నారని ప్రజా నాయకుడు పర్యటన విజయవంతం చెయ్యాలని చంద్రబాబు పర్యటిస్తున్న వంజంగి ప్రాంతాన్ని హెలిప్యాడ్ స్థలాలను అలాగే కార్యకర్తల సమావేశం ప్రదేశాని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లతో కలసి పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావాలని అధికారులు నాయకులు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాడేరు ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి, బాకూరు వెంకటరమణ రాజు , మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, జక్కయ్య, మురళి పాల్గొన్నారు.



# రెండోసారి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా : ఆకుల కిష్టయ్య

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఆకుల కిష్టయ్య తిరిగి రెండోసారి జరిగిన ఎన్నికల్లో ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షులుగా నాగేందర్ రెడ్డి, పోశెట్టి, గోపాల్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శిగా కిష్టయ్య, కోశాధికారిగా నర సింహారావు, కార్యనిర్వాహన కార్యదర్శిగా శంకర్, పిఆర్వోగా ఆనందం ఎన్నికైనట్లు ఎన్నికలో అధికారి మోహన్ రెడ్డి తెలిపారు.



# వేములవాడలో ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే

## జాతీయ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో సర్వే చేస్తున్న జాతీయ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ మరియు మున్సిపల్ ఉద్యోగులు ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే వేములవాడ ప్రజల జీవన స్థితిగతులను అధ్యయనం చేసే క్రమంలో జాతీయ గణాంక శాఖ అధికారులు వేములవాడ పట్టణంలో సర్వే ప్రారంభించారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలు గ్రామాలలో ప్రజల ఉపాధి స్థితిగతులపై నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా వేములవాడ పట్టణంలో సర్వే ప్రారంభించామని జాతీయ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు తొలుత సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ప్రత్యేక ట్యాబు ద్వారా 12 కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలలపాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి వివరాలు నమోదు చేస్తామన్నారు ఇందులో కుటుంబ యజమాని పేరు సభ్యుల వివరాలు విద్యార్హతలు వృత్తివిద్య కోర్సులు స్వయం ఉపాధి తదితర అంశాలు నమోదు చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ సార్ మేనేజర్ సంపత్ రెడ్డి తాసిల్దార్ విజయప్రకాశ్ ఎంపీఎస్ఓ తిరుపతి మున్సిపల్ వాట్ ఆఫీసర్ దేవేంద్ర మున్సిపల్ బిల్ కలెక్టర్ సత్యం వాట్ ఆర్పి విజయలక్ష్మి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





The National Statistics Office (NSO) has been in the service of the nation since 1950. It has been developing a strong database on various socio-economic parameters through its countrywide sample surveys, which has helped the Central as well as State Governments in development planning and policy formulations.

UTILITY OF NSO DATA
The data collected by NSO plays a major role in the development of the nation by providing crucial inputs for planning, research, formulation and implementation of policies that lead to welfare and betterment of the society.

PERIODIC LABOUR FORCE SURVEY (PLFS)
The dynamic labour market, due to rapid technological developments, and fast-changing economy, necessitates labour statistics at shorter intervals. Keeping this in view, the NSO conducts nationwide employment-unemployment survey regularly, namely the Periodic Labour Force Survey (PLFS).

OBJECTIVE OF PLFS
To generate estimates of the key labour market indicators viz. Labour Force Participation Rate (LFPR), Worker Population Ratio (WPR) and Unemployment Rate (UR).

FREQUENCY FOR GENERATION OF ESTIMATES
- Monthly estimates at all-India level with rural-urban bifurcation.
- Quarterly estimates at all-India level and also for all States/UTs, with rural-urban bifurcation.

COLLECTION OF INFORMATION
Well-qualified and trained officers of NSO collect information using hand-held devices (tablets) equipped with e-Sigma software. These officers visit villages and urban blocks selected on the basis of a scientifically designed sample technique. Listing of households is carried out and a specified number of households are selected for collecting detailed information of all household members by interviewing the head of household or a responsible or knowledgeable person of the household. Each selected household of a selected village/urban block will be visited four times, once in each month. The selected household will be visited with a detailed questionnaire in the first month followed by revisits in over the next three consecutive months.

CONFIDENTIALITY
Information collected from each household in the survey is kept confidential.
Identity of the households participating in the survey is kept confidential in all reports/microdata of MoSPI.

APPEAL TO PUBLIC FOR COOPERATION
The success of this survey depends to a great extent on the quality of responses from households in providing the correct information. Officers of NSO may be approaching you for necessary information. Without your cooperation and the necessary help, it will not be possible to get the required reliable data.
The Government, therefore, appeals to you to extend your kind cooperation to the officers approaching you for this survey and to spare some of your valuable time to provide them with correct and complete information.

GURRAM SRINIVAS GOUD
Cell: 9550630341

GOVERNMENT OF INDIA
Ministry of Statistics & Programme Implementation
National Statistics Office
Field Operations Division

NSO INDIA
Data for Development

75 National Sample Survey
Celebrating 75 years of NSS

PERIODIC LABOUR FORCE SURVEY (PLFS)

Be a proud Indian and a responsible citizen by providing correct and complete information for the cause of nation building

Thank you for your cooperation

# వెంకట్రావుపేట మల్కాపేట అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట మల్కాపేట గ్రామాలలో సూపర్వైజర్ గంగలక్ష్మి కనుకమ్మ ఆధ్వర్యంలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించరు ముర్రు పాలు శ్రేష్ఠమైనవి మొదటి సారి వచ్చు పాల లో విటమిన్ కలిగి ఉంటావని చాలా విలువైనవి అని తెలిపారు ఇచ్చట అంగన్వాడి టీచర్లు మునెమ్మ అంజలి మణెమ్మ ఆశ వర్కర్స్ గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు పిల్లలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు






# మహిళా పాడి రైతులకు అవగాహన సదస్సు

**చీడి కాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అర్జునగిరి గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో మహిళా డైరీ సహకార సంఘాలు ఏర్పాటు కై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అర్జునగిరి లో ఉన్న మహిళా పాడి రైతులందరికీ గురువారం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా డైరీ సహకార సంఘాల నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు అసిస్టెంట్ డైరెక్టర్ చోడవరం , డాక్టర్ వి . చిట్టి నాయుడు , సహాయ సంచాలకులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ మణి లక్ష్మణ్ రాజేష్ ఏపీ డి డి సి ఎఫ్ మేనేజర్ పాల్గొన్నారు.



## మణిరత్నం మరో లవ్‌స్టోరీ
### యువహీరో ధ్రువ్ విక్రమ్‌తో మూవీ



ప్రముఖ దర్శకుడు మణిరత్నం పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది హృదయాలను తాకే అందమైన ప్రేమ కథలు. అయితే ఇటీవల ఆయన దర్శకత్వంలో వచ్చిన 'థగ్‌లైఫ్' చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితంగా కొంత నిరాశకు లోనైన మణిరత్నం, తన ఫేవరెట్ జోనర్ అయిన లవ్ డ్రామా వైపు మళ్లీ రీటర్న్ అవ్వడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఆయన కొత్తగా తెరకెక్కించబోయే చిత్రంలో తమిళ యువ హీరో ధ్రువ్ విక్రమ్, కన్నడ బ్యూటీ- రుక్మిణి వసంత్ హీరో హీరోయిన్లుగా నటించనున్నారు. తొలిసారి స్క్రీన్ పై కలసి నటించనున్న ఈ జంట సినిమాకు హైలైట్‌గా నిలవనుందని భావిస్తున్నారు.ప్రేమ, కుటుంబ సంబంధాలు, వ్యక్తిగత సంఘర్షణలు అన్నీ కలగలిపిన ఒక భావోద్వేగ భరితమైన కథతో మణిరత్నం ఈ సినిమాను రూపొందించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. నవంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం అందించనున్న ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ మరో స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది. మణిరత్నం గత సినిమాలకన్నా పూర్తి భిన్నంగా, కొత్త ఎనర్జీతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని తెలిసింది. కథలోని పాత్రలు, వారి మధ్య ఉన్న బంధాలు ప్రేక్షకులకు కొత్తగా అనిపించేలా మణిరత్నం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. సుదీర్ఘ విరామం తర్వాత మణిరత్నం మళ్లీ ఓ క్లాస్ లవ్ స్టోరీతో వెండితెరపై సందడి చేయబోతుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## అర్జున్ చక్రవర్తి నుంచి మేఘం వర్షించదా పాట




టాలీవుడ్ యువ నటుడు విజయ రామరాజు టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం'అర్జున్ చక్రవర్తి'. ఇప్పటికే పలు అంతర్జాతీయ చలనచిత్ర వేదికలలో 46కి పైగా అవార్డులు గెలుచుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' అనే పాటను విడుదల చేశారు. విఘ్నేష్ బాస్కరన్ ఈ అందమైన ప్రేమ గీతాన్ని కంపోజ్ చేయగా.. విక్రాంత్ రుద్ర రాసిన సాహిత్యం మనసును హత్తుకునేలా ఉంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్, సుజిత్ శ్రీధర్ తమ మ్యాజికల్ వాయిస్‌తో ఆకట్టు-కున్నారు. ఈ పాటలో విజయరామరాజు, సిజా రోజ్ కెమిస్ట్రీ ఆకట్టు-కునేలా ఉంది. అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామాతో పాటు- హార్ట్ టచింగ్ లవ్ స్టోరీతో 'అర్జున్ చక్రవర్తి' అలరించ బోతుందని ఈ పాట తెలియజేస్తుంది. విజయ రామరాజు, సిజా రోజ్, హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి, దుర్గేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాకి శ్రీని గుబ్బల నిర్మాతగా, ఈడే కృష్ణ చైతన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి విఘ్నేష్ బాస్కరన్ సంగీతం అందించగా, జగదీష్ చీకాటి సినిమాటోగ్రఫీ, ప్రదీప్ నందన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సినిమాకు కృష్ణకాంత్ సాహిత్యం, రవీంద్ర పుల్లె సంభాషణలు రాశారు. పూజిత తాడికొండ కాస్ట్యూమ్ డిజైనర్‌గా, విష్ణు వర్ధన్ కలర్స్ ని అందించారు. పబ్లిసిటీ- డిజైన్ స్కేల్ టిల్ట్ స్టూడియోస్, విఎఫ్ఎక్స్ మ్యాడ్‌హౌస్ విఎఫ్ఎక్స్ చేయగా, తేజస్వి సజ్జా పిఆర్ఓ గా వ్యవహరించారు, హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్ బాధ్యతలు చూసుకుంది.

## శ్రీలీలతో నిర్మాతలకు భరోసా
### హీరోయిన్‌గా, డ్యాన్సర్‌గా డ్యూయల్ రోల్

శ్రీలీల ఉంటే ఇక ఆ సినిమాలో స్పెషల్ సాంగ్స్ కోసం మరో భామను వెతకాల్సిన పని లేదు. ఎందుకంటే హీరోయిన్ రోల్‌కే కాదు ఐటమ్ నెంబర్‌కు ఫర్ ఫెక్ట్ ఛాయిస్‌గా మారిపోయింది. డ్యూయెట్ సాంగైనా, ఊర మాస్ పాటైనా మేడమ్ రచ్చ రంబోలా చేయాల్సిందే. స్పెషల్ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లకు నిర్మాతలు కోట్లు వెచ్చించి తెచ్చుకునే ఛాన్స్ లేకుండా కిసిక్ బ్యూటీ డ్యూయల్ రోల్ పోషించేస్తోంది. ధమాకాలో పల్సర్ బైక్, జింతాకా అంటూ మాసీ స్టెప్పులు మొదలెట్టిన దగ్గర నుండి డ్యాన్సింగ్ క్వీన్‌గా ముద్రపడిపోయింది శ్రీలీల. ఫీమేల్ లీడ్‌గా నటిస్తే మాస్ సాంగ్ కంపల్సరీ. ఇక ఐటమ్ నంబర్ కోసం మరో భామకు తెచ్చుకోనక్కర్లేదు. ఏ టు- జెడ్ ఫెర్మామెన్స్ ఇచ్చేస్తుంది కిస్సిక్ బ్యూటీ-. యూట్యూబ్‌ను షేక్ చేయాలంటే మిస్ లీల ఉంటే చాలనేంతలా ప్రొడ్యూసర్ల మైండ్లలో ఫిక్స్ అయ్యేలా చేసింది. సినిమాపై హైప్ రావాలా, అ-టె-న్షన్ కావాలా వైరల్ వయ్యారీతో డ్యాన్స్ చేస్తే పోలా అని భావిస్తున్నారు. గుంటూరు కారంలో కుర్చీ మడత పెట్టినా, జూనియర్‌లో వైరల్ వయ్యారీగా మారినా తాను హీరోయిన్ కాని పుష్ప2లో కూడా కిస్సిక్ బ్యూటీ-గా ర్యాంపేజ్ గ్లామర్ షోతో మాస్ మహారాణిగా మారిపోయింది. ఇటు- హీరోయిన్‌గా, ఇటు- ఐటమ్ గర్ల్ గా మూవీకి వన్ ఉమెన్ షోగా మేకోవరైంది శ్రీలీల. అంటే నిర్మాతలకు డబుల్ బోనాంజాలా మారిన మేడమ్.. నెక్స్ట్ రవితేజ మూవీ మాస్ జాతరలోనూ అటు- క్లాసీ లుక్, ఇటు- మాసీ సాంగ్స్‌లో గత్తర లేపడానికి రెడీ అయ్యింది. మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్ దగ్గర ధమాకా హిట్ నమోదు చేస్తుందా ఎ÷-లాపుల్లో ఉన్న రవితేజ, శ్రీలీలకు కంబ్యాక్ మూవీగా మారుతుందో లేదో చూడాలి.



## ప్రభాస్ స్పిరిట్ కోసం ఆఫర్
### నటించాలనుకునే యువతకు ఛాన్స్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'స్పిరిట్' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రాబోతుండగా.. ఈ మూవీని టీ- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం సెప్టెంబర్ చివరిలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉన్న వారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలుస్తుంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది భద్రకాళీ పిక్చర్స్. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు 13 నుంచి 17 ఏండ్ల వయసున్న పురుష నటులను ఆడిషన్స్‌లో పాల్గోనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గోనేవారు పాత్ర కోసం తమ జుట్టు- కత్తిరించుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే ఒక హెడ్ షాట్ ఫోటోతో పాటు- పర్సనల్ షాట్ ఫోటో కూడా జత చేయాలని కోరారు. ఇక ఇంట్రడక్షన్ వీడియోలో మీ పేరు ఇతర వివరాలు వెల్లడించడంతోపాటు మీ చదువుకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని కోరారు.



## విడాకుల ర్యూమర్స్‌ను తోసిపుచ్చిన సంగీత

సీనియర్ నటి సంగీత, ఆమె భర్త, సింగర్ క్రిష్ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఇటీవల వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ వార్తలపై నటి సంగీత స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఈ సందర్భంగా తన భర్త క్రిష్‌తో కలిసి దిగిన ఒక ఫొటోను సోషల్ మీడియా వేదిక పంచుకుంది. గతంలో సంగీత తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో సంగీత క్రిష్ అని ఉన్న పేరును సంగీతగా మార్చడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు- పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ మేము బాగానే ఉన్నట్లు- సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. సినిమాల విషయానికి వస్తే.. ఆచర్య, మసూద, వారసుడు తదితర చిత్రాలతో ఇటీ-వల ప్రేక్షకులను అలరించింది ఈ భామ.



## సినీ కార్మికుల సమ్మె.. చిన్న నిర్మాతల భేటీ

టాలీవుడ్ లో గత ఐదు రోజులుగా షూటింగ్స్ లేక మూగబోయింది. వేతనాల పెంపుపు పై కార్మిక సంఘాలకు, ఫిల్మ్ ఛాంబర్ కు మధ్య మొదలైన వివాదం బంద్ కు దారి తీసింది. ఈ విషయమై గురువారం పలువురు చిన్న సినిమా నిర్మాతలతో ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీ. కళ్యాణ్ మాట్లాడుతూ చిన్న సినిమాల నిర్మాతలతో సమావేశం నిర్వహించాము. చిన్న నిర్మాతలు మార్కెటింగ్ లేక థియేటర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న సినిమాల వల్లే కార్మికుల మనుగడ ఉంది. ఇప్పటి వరకు తీసుకున్న జీతం కంటే 25శాతం జీతాలు తక్కువ తీసుకోవాలని నిర్మాతలు డిమాండ్ చేశారు. మేము ఒక్క పైసా పెంచమని నిర్మాతలు చెప్పారు. ఎవరితో అయినా సినిమాలు తీసుకుంటామని చెబుతున్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఏం నిర్మాణం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని చెప్పారు.రూ. 4 నుండి 5 కోట్లు- చిన్న సినిమాకు ఖర్చు అవుతుంది. చిన్న సినిమా నిర్మాతలు ఇప్పటి నుంచి ఎవరితో అయినా సినిమాలు చేసుకోవచ్చు. ప్రొడ్యూసర్స్ మీద దాడి చేస్తే తాట తీస్తాం.పెద్ద హీరోలకు నిర్మాతలు తమ బాధలు చెప్పుకున్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు విడనాడాలి. రెండు రోజుల్లో సమ్మె ముగుస్తుందని భావిస్తున్నా...నిన్ననే దిల్ రాజుతో మాట్లాడను మళ్ళీ ఎప్పుడు కబురు పంపినా మాట్లాడడానికి మేము సిద్ధం అన్నారు. నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ చాంబర్, కౌన్సిల్ మాత్రమే ఈ సమస్య పై మాట్లాడే అధికారం ఉంది.తొందరలోనే సమ్మె ముగుస్తుందని ఆశిస్తున్నాం. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే తెలుగు రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఇస్తున్నాం. చిన్న సినిమా బ్రతికితేనే సినిమా బ్రతుకుతుంది.98 శాతం ఫెల్యూర్ ఉంది. నిర్మాత చనిపోతూ కార్మికులను బ్రతికిస్తున్నాడు. అసలు ఇస్తున్న రెమ్యునరేషన్ ను 25 శాతం తగ్గించి ఇవ్వాలని అనుకున్నాం. కానీ స్టార్ హిరోలతో తీయని సినిమా ఏదైనా చిన్న సినిమానే. నిర్మాతలు కోమాలో ఉన్నారు. ఆక్సిజన్ తీసేసి మమ్మల్ని చంపేయవద్దు. ఈ సమస్య ఛాంబర్ లోనే పరిష్కరించుకుంటాం. ఇతరుల ప్రమేయం అవసరం లేదు. అందరం ఒకే కుటుంబ సభ్యులమని అన్నారు.